అధినేతతో.. తాజా ఎమ్మెల్యేలు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడ్ని బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో తాజాగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మర్యాద పూర్వకంగా కలిశారు. నక్కా ఆనందబాబు, అనగాని సత్యప్రసాద్ జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ కలిశారు. లోకేశ్ ను ప్రత్తిపాటి పుల్లారావు, నరేంద్ర, నజీర్ అహ్మద్, భాష్యం ప్రవీణ్ కలిశారు.
















విజేతలను ఊహించి విజేతలయ్యారు..

- ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో కూపన్ల డ్రా
- 'ఎవరు గెలిచినా మీదే గెలుపు' విజేతలకు బహుమతులు
- తొలి విజేతకు రూ.10 వేలు, మరో ముగ్గురికి రూ.5 వేలు



లక్కీడిప్ డ్రాలో పాల్గొన్న ఆంధ్రజ్యోతి గుంటూరు డీజీఎం రామచంద్రరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సాంబశివరావు, సర్క్యులేషన్ మేనేజర్ భాస్కరరెడ్డి, యాడ్ మేనేజర్ సుబ్బారావు తదితరులు

గుంటూరు, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల గెలుపు, ఓటములపై విశ్లేషిస్తూ 'ఎవరు గెలిచినా మీదే గెలుపు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతి జిల్లా స్థాయిలో నిర్వహించిన లక్కీడిప్ కూపన్ల డ్రా బుధవారం వెంగళాయపాలెంలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జరిగింది. నెలరోజుల నుంచి ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కూపన్లలో ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో ఎవరు గెలిచేది తెలియజేస్తూ ఊహించి పూర్తి చేసిన వారిలో అదృష్టవంతులను ఎంపిక చేశారు. గుంటూరు డీజీఎం సూదా రామచంద్రరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, సర్క్యులేషన్ మేనేజర్ భాస్కరరెడ్డి, యాడ్స్ మేనేజర్ సుబ్బారావుల ఆధ్వర్యంలో కూపన్ల డ్రా కార్యక్రమం జరిగింది. ఇందులో మొదటి బహుమతిగా రూ.10 వేలను రేపల్లెకు చెందిన బోయిన ఉయ్యూరు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిగా రూ.5 వేలను ఇచ్చేందుకు ముగ్గురిని ఎంపిక చేయగా వారిలో నరసరావుపేటకు చెందిన షేక్ మాబు సుభాని, వినుకొండకు చెందిన మాదాల హైమారావు, పెద కాకాని మండలం ఉప్పలపాడుకు చెందిన మంచికల పూడి మదన మోహనరావు ఉన్నారు. విజేతలకు డీజీఎం రామచంద్రరావు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అవినీతిపై తిరుగుబాటు



- పూడాలో అక్రమ వసూళ్లపై రియల్ వ్యాపారుల ధర్నా
- అవినీతి అనకొండలా మారారని వైఎస్ చైర్మన్‌పై ఆగ్రహం
- బెదిరించి వసూలు చేసిన రూ.7 కోట్లు కక్కాలని మండిపాటు
- ప్రభుత్వం మారడంతో కార్యాలయం వద్ద బాధితుల ఆందోళన
- తమ డబ్బు తిరిగి ఇవ్వాల్సిందేనని బాధిత వ్యాపారుల డిమాండ్

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పూడా మాది.. మా ప్రభుత్వం అధికారంలో ఉంది.. మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.. మమ్మల్ని అడిగే వారెవరు.. అని వైఎస్ చైర్మన్ చెలరేగిపోయాడు. ప్రభుత్వ అండతో పెద్దఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డాడు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. పూడా బాధితులు తిరుగుబాటుతో వైఎస్ చైర్మన్ కంగుతిన్నాడు. ఇంతకాలం నోరుమెదపకుండా వారు అడిగినట్లు.. చెప్పినట్లు చేసిన రియల్ వ్యాపారులు తమ నుంచి వసూలు చేసిన మొత్తాలను కక్కాలంటూ నరసరావుపేటలోని పూడా కార్యాలయం వద్ద బుధవారం ఆందోళనకు దిగారు. తమ డబ్బు తిరిగి చెల్లించాలని వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డిని నిలదీశారు. నరసరావుపేట కేంద్రంగా పల్నాడు అర్బన్ డవలప్‌మెంట్ అధార్టీ(పూడా)ని గతంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి వైస్ చైర్మన్‌గా గతంలో జడ్పీ సీఈవోగా పనిచేసిన గజ్జల శ్రీనివాసరెడ్డిని నియమించింది. అయితే ఆయన నిబంధనలు, ప్లాన్ల మాటున అక్రమ వసూళ్లకు తెరలేపారని బాధితులు ఆరోపించారు. జిల్లాలో అనధికార లేవుట్లను 258 వరకు గుర్తించి నోటీసులు జారీ చేశారు. వెంచర్ల క్రమబద్ధీకరణకు సంబంధం లేకుండా ఒక్కొక్క వెంచర్ నుంచి రూ.2 లక్షలు డిమాండ్ చేయగా రూ.1.50 లక్షలకు అంగీకరించగా ఆ మేరకు డబ్బు చెల్లించామన్నారు. ఈ ప్రకారం తమ నుంచి రూ.3.72 కోట్లు వసూలు చేశారన్నారు. అలాగే బహుళ అంతస్తులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల ప్లాన్ల మంజూరులో కూడా చేతివాటం ప్రదర్శించినట్లు బాధితులు తెలిపారు. డీవియేషన్ ఉన్న భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్‌మెంట్లను గుర్తించి రూ.4 లక్షల నుంచి రూ.4.5 లక్షల చొప్పున వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు. ఇలా రూ.3 కోట్లకు పైగా వసూలు చేశారని బాధితులు చెబుతున్నారు.



పూడా వైస్‌చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డితో మాట్లాడుతున్న సీఐ

వైసీపీనే వస్తుందని బరితెగింపు..

మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తుందన్న ధీమాతోనే ఆయన బరి తెగించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో రియల్ వ్యాపారులతో పాటు పలువురు కాంట్రాక్టర్లు కూడా పూడా కార్యాలయానికి వచ్చి తమను తీవ్రంగా నష్టపరిచారంటూ ఆ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు పూర్తి చేసినా జీరో ఖాతా కింద చూపించారని వాపోయారు. ఆయన కారణంగా తాము అప్పులు పాలై ఆస్తులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఆందోళనతో కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రూ.50 లక్షలు చెల్లింపు

వసూలు చేసిన అవినీతి సొమ్ములో రూ.50 లక్షలు కక్కించారు. కార్యాలయం వద్ద ఆందోళనతో కంగుతిన్న అవినీతి తిమింగలం దిగిరాక తప్పలేదు. అక్రమంగా వసూలు చేసిన సొమ్ములో శ్రీనివాసరెడ్డి కొంత తిరిగి ఇచ్చారని బాధితులు తెలిపారు. 3 గంటల వ్యవధిలోనే రూ.50 లక్షలు చెల్లించడం గమనార్హం. తమ ఆందోళనతో చేసిన తప్పును ఆయన అంగీకరించినట్లు బాధితులు తెలిపారు. ఒక్క రొంపిచర్ల మండలంలోనే ఈ అధికారి చేసిన ఆర్థిక అరాచకం వల్ల రూ.15 కోట్ల బిల్లులు రాలేదని బాధితులు చెప్పారు. ఓ కాంట్రాక్టర్‌కు రూ.3 కోట్ల బిల్లులు ఇవ్వకుండా పనులు జరగలేదని తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. దాచిన ఎం బుక్‌లను కాంట్రాక్టర్ల వారీగా తిరిగి ఆ శాఖ అధికారులకు అప్పగించేందుకు పోలీసుల సమక్షంలో ఒప్పందం జరిగిందన్నారు. రెండు రోజుల్లో ఎం బుక్‌లు తిరిగి ఇవ్వకపోతే మళ్లీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు.

వైసీపీ తాబేదారుల్లో.. వణుకు

- నాడు అంటకాగారు.. నేడు ఆందోళన
- విచక్షణ మరచిన అధికారులకు కాళరాత్రులే



గుంటూరు సిటీ, జూన్ 5: ఎంత ఉద్యోగులైనా ప్రభుత్వంతో అంటకాగడమనేది ఆక్షేపణీయం. వైసీపీ ప్రభుత్వంలో కొందరు ఉద్యోగులు అంతకంటే ఎక్కువగా రెచ్చిపోయారు. విచక్షణ మరచి కొందరు అధికారులు వైసీపీ నాయకులకంటే ఎక్కువగా ప్రవర్తించారు. ఇందులో అన్ని శాఖల అధికారులు ఉన్నా పోలీసులు చాలా ముందున్నారు. కొందరు డీఎస్పీలు, సీఐ లు, ఎస్ఐలు పరుగులు పెట్టి మరీ వైసీపీకి ఊడిగం చేశారు. ఎన్నికల ఫలితాలు వైసీపీ తాబేదారుల జవసత్వాలను కుంగదీశాయి. వైసీపీ ముద్ర పడిన అధికారుల గుండెల్లో బండరాయి పడింది. ఎవరినో నమ్ముకుని ఏదో చేస్తే ఏదో అయ్యింది అన్న సామెత ఉమ్మడి గుంటూరు జిల్లాలో రుజువు అవుతోంది. యువ నేత లోకేశ్ రెడ్ బుక్ ఫీవర్ కొందరు అధికారులకు నిద్ర పట్టకుండా చేస్తోంది.

అమ్మో.. ఎంత ఘోరం

అమరావతి ఉద్యమ సమయంలో ఓ డీఎస్పీ నిరసన శిబిరం వద్దకు వెళ్లి మహిళలను జుగుప్సాకరంగా మాట్లాడారు. రైతులపై లాఠీని ఝుళిపించారు. ఇప్పుడు ఆ అధికారి ఆత్మ రక్షణలో పడ్డారు.

- పల్నాడులో ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత వైసీపీ నేతలు దాడులతో టీడీపీ కార్యకర్తలు పోలీసులను ఆశ్రయించగా సత్తెనపల్లి సబ్ డివిజన్ అధికారి వారిపై భూతులతో రెచ్చిపోయారు. ఊర్లు వదిలి వెళ్లాలని హుకుం జారీ చేశారు.
- మాచర్ల, గురజాల, సత్తెనపల్లి నియోజకవర్గాల పరిధిలోని పలువురు పోలీసు అధికారులు టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసి రోజుల తరబడి స్టేషన్లో నిర్బంధించారు.
- స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో విజయవాడ నుంచి మాచర్ల వచ్చిన టీడీపీ నేతలను హతమార్చేందుకు వైసీపీ రౌడీలు ప్రయత్నించారు. దీనిపై అప్పటి సీఐని ప్రశ్నిస్తే అసలు ఇక్కడకు ఎవరు రమ్మన్నా రంటూ టీడీపీ నేతలపై ఎదురు కేసుకు సిద్ధమయ్యారు.
- సీఐడీ విచారణ పేరుతో అమరావతిలోని టీడీపీ కార్యకర్త ఇంట్లోకి అర్ధరాత్రి ప్రవేశించిన పోలీసులు అమానవీయంగా ప్రవర్తించారు.
- మంగళగిరిలో లోకేశ్ గెలుస్తాడని జడ్పీ దగ్గర మీడియాతో చెప్పిన పెదకాకాని మండలానికి చెందిన వెంకాయమ్మ అనే దళిత మహిళపై వైసీపీ మూకలు దాడి చేసి ఆమె కుమారుడ్ని కొట్టాయి.
- పిడుగురాళ్లకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టాడని పోలీసులు తీసుకువెళ్లి ఇబ్బందులు పెట్టారు.
- పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే శంకరరావుపై ఎన్‌జీటీలో ఫిర్యాదు చేశాడని అమరావతికి చెందిన టీడీపీ కార్యకర్తను పోలీసులు చిత్రహింసలకు గురిచేశారు.
- రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసి గుంటూరుకి తీసుకువచ్చినప్పుడు కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మెడికల్ రిపోర్ట్ విషయంలో వైద్యులను పోలీసులు బెదిరించారన్న ఆరోపణలు ఉన్నాయి.
- ప్రభుత్వం వచ్చిన మొదట్లో ఉమ్మడి జిల్లా అధికారిగా పనిచేసిన వ్యక్తి పూర్తిగా వైసీపీ చొక్కా వేసుకుని పనులు చేశారు. వైసీపీ నేతలు ఎవరిని ఇబ్బంది పెట్టమంటే వాళ్లని ఇబ్బందులు పెట్టారు. ఉద్యోగులను సస్పెన్షన్ చేసే సందర్భంలోని బంధనలు పాటించలేదు.
- ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు ముఖ్య అధికారులు టీడీపీ నేతలే లక్ష్యంగా తప్పుడు రిపోర్టులు ప్రభుత్వానికి పంపి వారిపై సీబీఐ కేసులకి కారణమయ్యారు.
- ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని టీడీపీ ఫిర్యాదు చేసినా కొందరు జిల్లా స్థాయిలో బుట్టదాఖలు చేశారు. ఈ అధికారులు చివరకు కొందరు మీడియా ప్రతినిధుల ను ఛాంబర్‌లోనికి కూడా రానివ్వలేదు.
- గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగుల ఎంపిక సమయంలో స్థానిక వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు చెప్పిన జాబితాను దగ్గర పెట్టుకుని టీడీపీ సానుభూతిపరులకు ఉద్యోగాలు రాకుండా చేశారు. చివరి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో కూడా అర్హులకు అన్యాయం చేశారు.
- ఓ చిరుద్యోగి టీడీపీకి అనుకూలంగా ఉన్నారని తండ్రి శవం వద్ద ఉన్న సమయంలో గుంటూరు వైద్యఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఫోన్ చేసి త్వరగా వచ్చి సస్పెన్షన్ ఆర్డర్ తీసుకు వెళ్లాలని ఒత్తిడి చేసి పిలిపించి ఉత్తర్వులు చేతిలో పెట్టారు.
- మెప్మాలో ఓ ఉన్నత స్థాయి అధికారిణి డ్వాక్రా సంఘాలు లక్ష్యంగా రాజకీయం చేశారు. జిల్లా స్థాయిలో అధికారులను ఏర్పాటు చేసుకుని వైసీపీకి అనుకూలంగా ఉన్న వారిని అందలాలు ఎక్కించారు.



అరెస్టా.. పరారా?

పీఆర్కేకు ముగిసిన బెయిల్ గడువు ● సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో పిన్నెల్లికి గడ్డుకాలమే



నరసరావుపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అధికారం అండ.. పోలీసుల సహకారంతో చెలరేగిపోయిన మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. అధికారం అండతో రెచ్చిపోయిన పిన్నెల్లి ఎన్నికల హింస నేపథ్యంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. హత్యాయత్నం, పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎం ధ్వంసం తదితర కేసులు ఆయనను వెంటాడుతున్నాయి. ఈ కేసుల్లో హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ గురువారంతో ముగియనున్నది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన కోర్టుకు హాజరు కావాల్సి ఉంది. హైకోర్టు ఆదేశాలతో నరసరావుపేటలో ఉన్న ఆయన ఎస్పీ కార్యాలయంలో రోజూ సంతకం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం హైకోర్టు ఇచ్చే తీర్పుపై ఆయన అరెస్టు ఆధారపడి ఉంది. ఆయనను పోలీసులు ఈ సారైనా అరెస్టు చేస్తారా.. మళ్లీ తప్పించుకుని పోయేలా సహకరిస్తారా అంశం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బెయిల్ గడువు పూర్తయిన వెంటనే పోలీసులు ఆయన్ను అరెస్టు చేసే విషయంలో ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. పాల్వాయిగేట్ టీడీపీ ఏజెంట్ నంబూరు శంకరరావు పిటీషన్ నేపథ్యంలో పిన్నెల్లి ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో తిరిగి ఆయనకు కోర్టులో ఊరట లభించకపోవచ్చని న్యాయవాదులు చెబుతున్నారు. ఈ క్రమంలో పిన్నెల్లి కదలికలపై పోలీసులు నిఘా ఉంచారు.

వెంకట్రామిరెడ్డిని మరిచిన పోలీసులు

ఎన్నికల హింస కేసుల్లో ప్రధాన నిందితుడు, షాడో ఎమ్మెల్యేగా అరాచకాలు జరిపించిన పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డి కూడా తప్పించుకు తిరుగుతున్నాడు. స్టేషన్‌లో నమోదైన హత్యాయత్నం కేసులో ఆయన అరెస్టుకు పోలీసులు కనీస ప్రయత్నాలు కూడా చేయడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

నియంతలకు గుణపాఠం

మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి బ్రదర్స్ నియంతల్లా వ్యవహరించారు. ఎదురు ప్రశ్నించిన వారిని భూమి మీద లేకుండా చేయించారు. ఓటు ద్వారా ప్రజలు వారికి గుణపాఠం చెప్పారు. అధికారం అండతో అరాచకాలు చేస్తే శాశ్వతంగా తప్పించుకోలేరనడానికి పిన్నెల్లి ఉదంతమే ఉదాహరణ అని పలువురు చర్చించుకుంటున్నారు. వారు చేసిన విధంగానే ఎదుట పార్టీ వారు చేస్తే మీ పరిస్థితి ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. బ్రదర్స్ అరెస్టు నుంచి తప్పించుకోలేరన్న వాదన వినిపిస్తోంది.

దిక్సూచి

SCHOLARSHIP ALERT

Description: Under the CSR initiative on Education & Livelihood by the Kotak Mahindra Group Companies, Kotak Education Foundation invites applications for Kotak Junior Scholarship 2024-25 from Class 10 passed students within the Mumbai Metropolitan Region.

Kotak Junior Scholarship

Eligibility: Applicants must have obtained over 85% marks in their Class 10 board examination (SSC/CBSE/ICSE) in 2024.

- They must have secured admission in Class 11 at junior colleges/schools for Arts, Commerce or Science streams in the Mumbai Metropolitan Region (MMR) for the academic year 2024-25.
- The annual family income of applicants must be INR 3,20,000 or below.
- Students must reside within the Mumbai Metropolitan Region.

Prizes & Rewards: Scholarship of INR 3,500 per month along with mentorship support, academic assistance, career guidance, and exposure visits.

Last Date to Apply: 30-06-2024

Application mode: Online *Short Url:* www.b4s.in/aj/KJSP2

Description: The global Aspire Leaders Program is a fully funded 14-week online leadership program offered by the Aspire Institute. It has been designed to help students unlock their potential and become well-rounded professionals.

Aspire Leaders Program

Eligibility: This program is open for students within the age group of 18-29 years. The annual household income of the applicants should be less than 8,00,000. Only first-generation learners are eligible to apply for the program.

Participants who have enrolled in or completed an undergraduate program in the last three years can apply. Applicants must have an intermediate level of proficiency in English.

Prizes & Rewards: Free access to training modules, live sessions by Havard faculty, and much more

Last Date: 03-07-2024 *Application:* Online

Short Url: www.b4s.in/aj/ALPS1

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/la52NWCలో చదవండి.

Mirae Asset Foundation Scholarship Program



Description: Mirae Asset Foundation invites applications from students who are currently pursuing undergraduate or postgraduate courses across India.

Eligibility: Open to students who are currently pursuing undergraduate or postgraduate courses across India. Applicants must have scored at least 60% in the previous academic year. The annual family income of the applicants must not exceed INR 8,00,000.

Prizes & Rewards: Scholarships up to INR 50,000

Last Date to Apply: 26-06-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/MAFS1

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్ఏయూ)- డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అగ్రికల్చర్, ఆర్గానిక్ అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగాలు ఉన్నాయి. అగ్రికల్చరల్ స్ట్రీమ్‌లో తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో 260 సీట్లు, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 540 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. గ్రామీణ పాఠశాలల్లో కనీసం నాలుగేళ్లు చదివిన విద్యార్థులకు ప్రతి విభాగంలో 60 శాతం సీట్లు కేటాయించారు. ఈ ప్రోగ్రామ్‌లను ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో డిప్లొమాలు

డిప్లొమా ఇన్ అగ్రికల్చర్: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలల్లో మొత్తం 240 సీట్లు ఉన్నాయి. జోగిపేటలో బాలికల పాలిటెక్నిక్; బసంత్‌పూర్, జమ్మికుంట, మల్‌తుమ్మెదలలో బాలుర పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. వీటితో పాటు పాలెం, పోలాస, కంపసాగర్, మధిర, సిరిసిల్లా, రుద్రూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒక్కోదానిలో 20 సీట్లు; నారాయణపేట పాలిటెక్నిక్ కళాశాలలో 40 సీట్లు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో మొత్తం 390 సీట్లు ఉన్నాయి.

డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్: ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. సంగారెడ్డి-కందిలోని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లో 20 సీట్లు ఉన్నాయి. మెదక్-తునికి, ఖమ్మం-సత్తుపల్లి, సంగారెడ్డి-తుర్కాల ఖానాపూర్‌లలో ఉన్న అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒక్కోదానిలో 30 చొప్పున మొత్తం 90 సీట్లు ఉన్నాయి.

డిప్లొమా ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. వికారాబాద్-గింగుర్తిలోని ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లో 60 సీట్లు ఉన్నాయి.

అర్హత వివరాలు: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ స్టేట్ బోర్డ్ నిర్వహించే పదోతరగతి పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఎన్ఐఓఎస్, తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీల అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 35 శాతం మార్కులు తప్పనిసరి. అగ్రికల్చరల్ విభాగంలో తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్ పొంది ఉండాలి. అభ్యర్థుల వయసు 2024 డిసెంబరు 31 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి 22 ఏళ్లు.

- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **రిజిస్ట్రేషన్ ఫీజుకు చివరి తేదీ:** జూన్ 25
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 26
- **ఆన్‌లైన్ దరఖాస్తులో కరెక్షన్స్:** జూన్ 27
- **వెబ్‌సైట్:** diploma.pjtsau.ac.in

ప్రియమైన మామయ్యకు...

చంద్రబాబు, బాలకృష్ణకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగు దేశం పార్టీలోని పలువురు నేతలకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన సోషల్ మీడియా వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని మామయ్య, బాలకృష్ణను బాబాయ్, పురందేశ్వరిని అత్త అని సంబోధిస్తూ ఈ ట్వీట్ చేయడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. "ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం సాధించిన ప్రియమైన మామయ్య నారా చంద్రబాబు నాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు. మీ ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపున నడిపిస్తుందని ఆశిస్తున్నాను. మంగళగిరిలో అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారా లోకేశ్‌కి, మూడోసారి హిందూపూర్‌లో జయభేరి మోగించిన బాలకృష్ణ బాబాయికి, ఎంపీలుగా గెలిచిన భరత్, పురందేశ్వరి అత్తకి నా శుభాకాంక్షలు. అలాగే ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన పవన్‌కల్యాణ్‌కు కూడా నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



తొలిసారి ఇటువంటి పాత్ర చేశా

టాలీవుడ్ చందమామగా పేరు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ 'సత్యభామ'. నవీన్‌చంద్ర కీలక పాత్ర పోషించగా, సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించారు. రేపు ఈ సినిమా విడుదలవుతున్న సందర్భంగా కాజల్, చిత్ర నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి మీడియాతో ముచ్చటించారు "దర్శకుడు సుమన్ చిక్కాల ఈ సినిమా కథ చెప్పిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఓకే చేశా. ఒక పోలీసాఫీసర్ ఎమోషనల్ జర్నీ ఇది. నేను ఇప్పటివరకూ ఎన్నో పాత్రలు చేశాను.. కానీ ఇటువంటి ఎమోషనల్ యాక్షన్ రోల్‌లో నటించడం ఫస్ట్ టైమ్. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్ అన్నీ సహజంగా ఉంటాయి. సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం చాలా బాగా నచ్చుతుంది. మీరు ట్రైలర్‌లో చూసిన దాని కంటే ఎన్నో ట్విస్ట్‌లు సినిమాలో ఉంటాయి. శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకు అద్భుతమైన సంగీతంతో పాటూ అదిరిపోయే నేపథ్య సంగీతం ఇచ్చారు" అని చెప్పారు.

హేమను సస్పెండ్ చేస్తున్న 'మా'?



రేవ్ పార్టీ కేసులో అరెస్టైన నటి హేమపై మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ('మా') కమిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఆమె దోషిగా తేలితే చర్యలు తప్పవని 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇటీవల పేర్కొన్నారు. అందులో భాగంగా ఆయన కమిటీ సభ్యులు అభిప్రాయాలను కోరినట్లు తెలిసింది. మెజారిటీ సభ్యులు హేమను సస్పెండ్ చేయాల్సిందేనని వెల్లడించినట్లు సమాచారం. రేవ్ పార్టీ కేసు నుంచి హేమకు క్లీన్ చిట్ వచ్చేంత వరకూ 'మా' నుంచి సస్పెండ్ చేసేందుకు 'మా' కార్యవర్గం సిద్ధమైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన గురువారం వెల్లడయ్యే అవకాశం ఉంది.

24 గంటల కస్టడీ

ఇదిలా ఉంటే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న హేమను సీసీబీ పోలీసులు బుధవారం కస్టడీకి తీసుకున్నారు. ఆనేకల్ జేఎంఎఫ్‌సీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, 24 గంటలపాటు విచారణ కోసం అనుమతి తీసుకున్నారు. సీసీబీ పోలీసులు హేమను అరెస్టు చేసిన రోజే ప్రాథమికంగా విచారించారు. మరింత సమాచారం కోసం ఆమెను కస్టడీకి తీసుకున్నారు.

సెకండ్ ఇన్నింగ్స్ సూపర్

రాహుల్



కార్తికేయ గుమ్మకొండ, రాహుల్ టైసన్ హీరోలుగా నటించిన 'భజే వాయువేగం' చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'హ్యాపీ డేస్' చిత్రంలో నలుగురు హీరోల్లో ఒకరిగా నటించి, 'టైసన్' పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ 'భజే వాయువేగం' సినిమాతో సెకండ్స్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రేక్షకులూ చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారనీ, తన పాత్రకు కూడా మంచి స్పందన వస్తోందని రాహుల్ 'చిత్రజ్యోతి'కి తెలిపారు. 'ఈ సినిమా విడుదలకు ముందు ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్, యూనిట్ సభ్యులందరం కలసి చూశాం. సినిమా బాగా వచ్చిందనీ, తప్పకుండా హిట్ అవుతుందని మా అందరికీ నమ్మకం కలిగింది. అదే అభిప్రాయాన్ని ప్రేక్షకులు కూడా వ్యక్తం చేస్తున్నారు. నా సెకండ్ ఇన్నింగ్స్ మరో మంచి సినిమాతో ప్రారంభించినందుకు ఆనందంగా ఉంది' అన్నారు రాహుల్.

ఈ సినిమాలో అవకాశం ఎలా వచ్చిందని అడిగితే 'యూవీ క్రియేషన్స్ ఓ చిన్న సినిమా ప్లాన్ చేస్తూ నాకు హీరోగా అవకాశం ఇచ్చింది. ఆ సినిమా పేరు 'గోడ' అది నిర్మాణంలో ఉండగానే యూవీ క్రియేషన్స్ నిర్మాతలే 'భజే వాయు వేగం' సినిమా ప్రారంభించారు. కార్తికేయ హీరోగా నటించే ఆ సినిమాలో సెకండ్ హీరో కోసం వెదుకుతుంటే ఆ చిత్ర దర్శకుడు ప్రశాంత్‌రెడ్డికి నా పేరు సూచించారు యూవీ క్రియేషన్స్ అధినేతలు. 'గోడ' సినిమాలో నేను చేసిన వర్క్ చూసి సంతృప్తి చెంది ప్రశాంత్‌రెడ్డి ఇందులో అవకాశం ఇచ్చారు. ఒకే సంస్థలో రెండు మంచి చిత్రాలు రావడం.. రియల్లీ ఐయామ్ లక్కీ' అని చెప్పారు రాహుల్. ఈ సినిమాతో కార్తికేయ రూపంలో మంచి స్నేహితుడు లభించాడనీ, సినిమాలో తామిద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కుదిరిందని ఆయన తెలిపారు. కార్తికేయ, తను, తనికెళ్ల భరణి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. తన కొత్త సినిమాల గురించి వివరిస్తూ 'గోడ' చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో నాకు అది సెకండ్ ఫిల్మ్ అవుతుంది. మూడో సినిమా ఇప్పుడు నిర్మాణంలో ఉంది. వార్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకొనే ఆ చిత్రాన్ని నా స్నేహితుడే నిర్మిస్తున్నారు. అది నా డ్రీమ్ ప్రాజెక్ట్. చాలా కాలం నుంచి దాని మీద వర్క్ చేసి ఇప్పుడు షూటింగ్ ప్రారంభించాం. శివ అని కొత్త దర్శకుడిని పరిచయం చేస్తున్నాం. ఇందులో నేను సోలో హీరోగా నటిస్తున్నాను. ఆర్మీలో ఆయుధాలను ఎలా ఉపయోగిస్తారో, వాళ్ల ట్రైనింగ్ ఎలా ఉంటుందో నాలుగు నెలల పాటు ఓ ఆర్మీ పర్సన్ దగ్గర శిక్షణ తీసుకున్నాను. దీని తర్వాత టైమ్ ట్రావెల్ ఫిల్మ్ చేస్తున్నాను. ఈ చిత్రాలన్నీ నాకు మంచి పేరు తెస్తాయనే నమ్మకంతో ఉన్నాను' అన్నారు రాహుల్.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ZZ1WLfw లో చదవండి.

ఇది చారిత్రాత్మక విజయం

● సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జూన్ 5 : ఐదేళ్ళ నిరీక్షణ తర్వాత ప్రజలు తెలుగుదేశం పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారని సత్తెనపల్లి నుంచి విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కన్నా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పవర్ ఇంజన్‌లా పనిచేయడం, వారికి బీజేపీ కలసిరావటంతో ఇంతటి ఘన విజయం సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిదిశలో పరుగు పెట్టిస్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. పల్నాడు జిల్లాలో కూటమి అభ్యర్థులు అందరూ విజయం సాధించటమే కాకుండా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 స్థానాల్లో విజయం సాధించటం అభినందనీయమన్నారు. చక్రవడ్డీతో సహా వైసీపీకి ప్రజలు తిరిగి ఇచ్చేశారన్నారు. చంద్రబాబునాయుడును నిండు సభలో వైసీపీ ఎమ్మెల్యేలు అవమానించినప్పుడు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే సభలో అడుడు పెడతానని శపథం చేశాడు. అన్నట్లుగానే ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. వైసీపీ ఘోర పరాజయానికి వైఎస్ జగన్ వైఖరి, వ్యక్తిత్వమే కారణమని కన్నా అన్నారు.

విజయాన్నందించిన ప్రజలకు ధన్యవాదాలు

● నాదెండ్ల మనోహర్


నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, జూన్ 5: రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా సంక్షేమ పాలన అందించాం.. అంటూ చెప్పుకునే జగన్ మాటలను ప్రజలు నమ్మలేదు. మనం ఏం చెప్పినా నమ్ముతారనుకోవడానికి ప్రజలు తెలివిలేని వారుకాదు. ఐదేళ్ల వైసీపీ జగన్ పాలనలో ప్రజలు ఎంతగా విసిగిపోతే 175 స్థానాలకు 11 మాత్రమే ఇస్తారని ఇది జగన్ పాలనకు చెంపపెట్టు అని జనసేన పీఏసీ ఛైర్మన్, తెనాలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జగన్ పాలన ప్రారంభించిన తరువాత ప్రజావేదిక కూల్చివేయడం, అన్న క్యాంటీన్లను మూయించడం, రాజధాని తరలింపు నిర్ణయం, నిరసన తెలుపుతున్న రైతులను, కూలీలను పోలీసులతో కొట్టించడం, అక్రమ కేసులు పెట్టించడం వంటి పలు రకాల పరిణామాలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. జగన్ వల్ల రాష్ట్రానికి నష్టం కలుగుతుందని పవన్ కల్యాణ్ ఓట్లు చీలకుండ వైసీపీ విముక్త పేరుతో పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కూటమిని ఆశీర్వదించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాల తెలిపారు. తెనాలి ఎమ్మెల్యేగా తన గెలుపు కోసం కృషి చేసిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీని పాతాళంలో తొక్కి రాష్ట్రానికి మంచి చేసే కూటమి నాయకత్వాన్ని అత్యంత మెజారిటీతో ఎన్నుకుని రాజకీయాల్లో చరిత్ర సృష్టించారన్నారు. ప్రజాసేవకులుగా తామంతా ఒళ్లు దగ్గరపెట్టుకొని ప్రజలకు సేవచేస్తామన్నారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి తెనాలికి పూర్వ వైభవనం తెస్తామని స్పష్టం చేశారు. పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రైతు మృతి


అప్పారావు (ఫైల్)

కారుమంచి(శావల్యాపురం)జూన్ 5: పిడుగుపాటుకు గురై రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కారుమంచిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గోగినేని అప్పారావు(40) గేదెలను మేపుకొనేందుకు మంగళవారం సాయంత్రం వెల్లలచెరువు డొంక వైపున్న పొలాలకు తోలుకెళ్ళాడు. అనుకోకుండా ఉరుములతో కూడిన వర్షం మొదలైంది. వర్షంలో తడుస్తున్న అప్పారావుకు దగ్గరలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పారావు ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు అప్పారావును వెతుక్కొంటూ పొలం వద్దకు వెళ్ళారు. పొలంలో అప్పారావు నేలపై పడిపోయి ఉండడాన్ని గమనించి దగ్గరికెళ్ళి చూడగా అతడు మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని ట్రాక్టర్‌లో ఇంటికి తీసుకొచ్చారు. మృతుడు అప్పారావుకు భార్య, కుమార్తె ఉన్నారు.

వైసీపీ మూకల దాడి

● టీడీపీ శ్రేణులను అడ్డగించిన వైసీపీ నేతలు
● కూటమి విజయోత్సవాల్లో ఘర్షణ
● గొడ్డలితో దాడి చేసిన వైసీపీ మూక
● టీడీపీకి చెందిన వారికి తీవ్ర గాయాలు


దాడిలో గాయపడిన లాల్‌సింగ్ నాయక్, అంజి నాయక్


రాములు నాయక్

నకరికల్లు, జూన్5: ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించటంతో టీడీపీ శ్రేణులు కుంకలగుంట శివారు పాపిశెట్టిపాలెంలో విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సమయంలో మా వీధుల వైపు రావద్దంటూ వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. దీంతో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య మాటామాటా పెరగటంతో దాడులకు పాల్పడ్డారు. టీడీపీకి చెందిన మలావత్ లాల్‌సింగ్ నాయక్‌పై వైసీపీ మూకలు గొడ్డలితో దాడిచేసి గాయపరిచారు. అతనితో పాటు బాణావత్ అంజినాయక్, మలావత్ ఏసునాయక్, బాణావత్ వెంక టేశ్వర్లు నాయక్, బాణావత్ రాములు నాయక్, శ్రీను నాయక్‌లకు గాయాలయ్యాయి. ఈఆరుగురు నరసరావుపేటలోని ఒక వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దాడితో పాటు టీడీపీకి చెందిన నలుపురికి చెందిన నాలుగు బైక్‌లను వైసీపీ మూకలు ధ్వంసం చేశారు. మొత్తం ఈ దాడుల్లో 30 మందికి పైగా పాల్గొన్నట్టు బాధితులు చెపుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

త్రిపురాపురంలోను ఇరు వర్గాల మధ్య ఘర్షణ

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల్లో విజయం సాధించటంతో త్రిపురాపురం గ్రామంలో కూటమి శ్రేణులు బాణాసంచా పేలుస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో మరో వర్గానికి చెందిన మద్ద మోహన్‌రావు, రమాదేవి, నాగేశ్వరరావులు అడ్డుకొని మా వీధుల్లోకి రావద్దని అడ్డు కోవటంతో తొగురు తిరుపతిరావు, రామకృష్ణలకు, అడ్డుకున్న ముగ్గురికి ఘర్షణ తలెత్తింది. ఇరువర్గాలు దాడులకు పాల్పడ టంతో ఐదుగురికి గాయాలయ్యాయి. గాయ పడిన వీరు నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను తగుల బెట్టిన వైసీపీ దుండగులు

ఎన్నికల్లో కూటమి విజయం సాధించటంతో గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులు మండలంలోని కుంకలగుంటలో విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నారు. ఈక్రమంలో అగడ్తి సమీపంలో కొందరు వైసీపీకి చెందిన దుండగులు తెలుగు యువత ప్రతినిధి కిష్టంశెట్టి చిన్నాకు చెందిన అటుగా వెళ్తున్న కొత్త బైక్‌కు పెట్రోల్ పోసి నిప్పటించారు. మంటల్లో బైక్ పూర్తిగా దగ్ధమైంది. ముకుంద స్వరూప్ అనే యువకుడి పైన వైసీపీ దుండగులు దాడిచేసి కొట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో పోలీసు పికెట్ ఉన్నప్పటికీ ఈ ఘటనలు జరగటం గమనార్హం.


కుంకలగుంటలో ద్విచక్రవాహనాన్ని దహనంచేసిన వైసీపీ దుండగులు

పడినా... నిలిచి గెలిచారు

● నరేంద్ర, శ్రావణ్, నసీర్, లోకేశ్‌ల, మనోహర్‌ల భారీ విజయం
● వైసీపీ కుట్రలను ధీటుగా ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడటమే కారణమా !

గుంటూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో వైసీపీ గాలిలో ఓటమి చవి చూసిన గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఐదుగురు తెలుగుదేశం, జనసేన అభ్యర్థులు ఈ దఫా సత్తా చాటారు. అలా... ఇలా కాదు. భారీ మెజార్టీలతో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను మట్టికరిపించారు. మాజీ సీఎం జగన్ నివాసం ఉన్న మంగళగిరిలో 91వేల పైచిలుకు మెజార్టీ సాధించడం గాలివాటంగా రాలేదు. అలానే ముస్లిం మైనార్టీలు బలంగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గంలోనూ 31వేల పైచిలుకు మెజార్టీ సాధించగలగడం ఆషామాషీ కాదు. పొన్నూరులో అయితే టీడీపీ నేతలు కార్యకర్తలు వీరోచితంగా పోరాడి ఈ విజయాన్ని దక్కించుకున్నారు.

గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో పొన్నూరు నియోజకవర్గంలో ధూళిపాళ్ల నరేంద్ర తీవ్ర వేధింపులకు గురయ్యారు. అనేక అక్రమ కేసులను ఆయనపై వైసీపీ ప్రభుత్వం బనాయించి జైలులో పెట్టింది. చివరికి సంగం డెయిరీనీ ఆక్రమించుకొనే ప్రయత్నం చేసింది. ఒక స్పెషల్ ఆఫీసర్‌ని కూడా నియమించింది. ఇక కార్యకర్తలపై ప్రతీ గ్రామంలోనూ వేధింపులు జరిగాయి. వాటన్నింటిని ధీటుగా ఎదుర్కొంటూ నరేంద్ర నిలబడగలిగారు. తనపై పెట్టిన కేసుని న్యాయస్థానంలో ఎదుర్కొని గెలిచి జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు వైసీపీ నేతలు చేబ్రోలు మండలంలో దోచేసిన సహజ వనరులపై అలుపెరగని పోరాటమే చేశారు. కార్యకర్తలకు కష్టం వస్తే వెళ్లి అండగా నిలిచారు. ఇవన్ని ఆయనకు సానుకూలంగా మారి ఎన్నికల్లో 32,915 ఓట్ల భారీ మెజార్టీని సాధించి పెట్టాయి. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన షేక్ నసీర్ అహ్మద్ గడిచిన ఐదేళ్లలో వీరోచితంగా పోరాడారు. మాజీ ఎమ్మెల్యే ముస్తఫా, ఆయన కుటుంబ సభ్యులు చేసిన దోపిడీలు, కబ్జాలను ధైర్యంగా బహిర్గతం చేశారు. కేసులకు బెదరకుండా పోరాటాలు, ఆందోళనలు నిర్వహించారు. టీడీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెళ్లి అండగా నిలిచేశారు. ఎప్పుడైతే నగరపాలకసంస్థలో కొత్తపేటలోని ఒక డివిజన్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని నసీర్ గెలిపించుకొన్నారో అప్పుడే ఆయన విజయానికి తొలి మెట్టు పడింది. అది మొదలుకొని ఆయనకు ప్రజల ఆదరణ పెరిగిపోవడంతో ఎన్నికల్లో 31,962 ఓట్ల మెజార్టీని దక్కించుకొన్నారు.

మంగళగిరి నుంచి పోటీ చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత ఎన్నికల్లో సుమారు ఐదే వేల ఓట్ల మెజార్టీతో ఓటమి పాలయ్యారు. దాంతో వైసీపీ నేతలు ఆయన్ని తీవ్రంగా అవమానించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన గెలవలేరని తూలనాడారు. లోకేష్ కుటుంబంపై బురదజల్లారు. ఆయనపై రాజధాని భూములకు సంబంధించి అక్రమ కేసులు కూడా సీఐడీ బనాయించింది. వీటన్నింటిని తట్టుకొని ఆయన నిలబడ్డారు. మరోవైపు తన స్వంత నిధులు వెచ్చించి మంగళగిరి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతోమందికి ఉపాధి కల్పించారు. పరికరాలు పంపిణీ చేశారు. ఏ కార్యక్రమానికి ప్రజలు పిలిచినా వెళ్లి ఆశీర్వదించారు. జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించారు. ఇవన్ని ఆయనకు ప్లస్ పాయింట్‌లుగా మారాయి. ఎన్నికల నాటికే ఆయన గెలుపు ఖరారు కాగా మెజార్టీ 60 వేలా... 80 వేలా అని లెక్కించారు. అయితే ఆ అంచనాలనఉ కూడా దాటి 91,413 ఓట్ల మెజార్టీని లోకేశ్ పొందడం గుంటూరు జిల్లా చరిత్రలోనే రికార్డుగా మారింది.

సాదాసీదాగా అందరితో కలిసిమెలిసి ఉండే తెనాలి శ్రావణ్ కుమార్ గత 15 ఏళ్లుగా తాడికొండని అంటిపెట్టుకొని ఉన్నారు. 2009లో ఓటమి పాలైనా ప్రజలకు అండగానిలిచి వారి సమస్యలపై పోరాటం చేసి 2014లో గెలుపొందారు. ఆ తర్వాత అమరావతి రాజధానిని తాడికొండ నియోజకవర్గంపరిధిలోనే సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారు. శ్రావణ్‌కుమార్ ఎమ్మెల్యే అయినప్పటికీ గన్‌మెన్‌లను నియమించుకోరు. ఎక్కడికెళ్లినా ఒంటరిగానే వెళతారు. నియోజకవర్గానికి ఎంతో మేలు చేసినా 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ మనోధైర్యం కోల్పోకుండా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటంచేసి 39,606 ఓట్ల మెజార్టీని ఈ దఫా సాధించారు.

తెనాలిలో గత ఎన్నికలలో టీడీపీ, జనసేన వేర్వేరుగా పోటీ చేయడం వలన అక్కడ జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మూడోస్థానానికి పరిమితమయ్యారు. ఆయన జనసేనలో కీలక భూమిక పోషిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తెనాలిని గతంలో అభివృద్ధి చేసిన ప్రజాప్రతినిధిగా మంచి పేరు ఉండటం ఈఎన్నికల్లో ప్లస్ పాయింట్ అయింది. మరోవైపు వైసీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ అరాచకాలను అక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. టీడీపీ క్యాడర్ అంతా కష్టపడటంతో మనోహర్ 48,112 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

టీడీపీ శ్రేణులపై వైసీపీ వర్గీయుల దాడి

● ఐదుగురు టీడీపీ కార్యకర్తలకు గాయాలు

యడ్లపాడు, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ప్రభంజనాన్ని వైసీపీ వర్గీయులు ఓర్వలేక రగిలిపోయారు. ఉక్రోషంతో దాడులకు తెగబడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం యడ్లపాడు ఎగువ ఎస్సీ కాలనీలో టీడీపీ వర్గీయులు సంబరాలు చేసుకున్నారు. సుమారు 11.30గంటల సమయంలో వీధుల్లోకి వచ్చి రంగులు చల్లుకుంటూ బాణాసంచా కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అయితే లక్షల్లో బెట్టింగ్‌లు పెట్టి నష్టపోయిన వైసీపీ వర్గీయులు కర్రలు, రాళ్ళతో టీడీపీ వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు కాలనీకి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వైసీపీ వర్గీయులు విసిరిన రాళ్ళు పోలీసుల ప్రక్క నుంచి దూసుకెళ్ళాయి. దీనితో త్రుటిలో రాళ్ళదాడి నుంచి పోలీసులు తప్పించుకున్నారు. దాడులలో టీడీపీ వర్గీయులు కట్టా రాజేష్, కోడిరెక్క జయకర్, కోడిరెక్క సురేంద్ర, అంబడిపూడి గజేంద్ర, నేలటూరి రత్తయ్యలు గాయపడ్డారు. గాయపడిన వారిని చిలకలూరిపేట ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.


యడ్లపాడు స్టేషన్‌ను సందర్శించి వెళుతున్న ఎస్పీ మలికా గార్గ్


వైసీపీ మూక దాడిలో గాయపడిన రాజేష్, జయకర్, సురేంద్ర

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు
- పల్నాడు జిల్లా ఎస్పీ మలికాగార్గ్

శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే సహించబోమని పల్నాడు జిల్లా ఎస్పీ మలికాగార్గ్ హెచ్చరించారు. బుధవారం యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. ముందుగా మండలంల పరిస్థితులపై అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, డీఎస్పీ భూపాల్, రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్‌లతో చర్చించారు. అనంతరం ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేశామన్నారు. ఘర్షణలు నెలకొన ప్రాంతాల్లోని స్టేషన్లను సందర్శిస్తున్నానని, దానిలో భాగంగానే మంగళవారం యడ్లపాడు ఎగువ ఎస్సీ కాలనీలో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరిగిన నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై స్టేషనుకు వచ్చామన్నారు. ఈ ఘటనలో 11 మందిపై కేసు నమోదు చేసి, వారిలో పలువురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

7న తెనాలి ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా

గుంటూరు(విద్య), జూన్5: ఈనెల 7న తెనాలిలోని ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రావి చిన్న వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రటనలో పేర్కొన్నారు. జాబ్‌మేళాలో 14 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఐటీఐ ఫిట్టర్, టర్నర్, మెకానిక్, ఎలక్ట్రిషియన్, వెల్డర్, ఎంఎంవీ, డీజిల్ మెకానిక్ అర్హత ఉన్నవారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10 గంటలకు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్‌తో రావాలని సూచించారు. ఇతర వివరాలకు 9014491772 నంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

మాదిగలకు జగన్ తీవ్ర అన్యాయం

● మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 5: రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి జగన్మోహన్‌రెడ్డి తీవ్ర అన్యాయంచేశారని మాజీ మంత్రి మాణిక్యావర ప్రసాద్ ఆరోపించారు. బుధవారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలనంత అస్తవ్యస్తంగా జరిగిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ టికెట్‌ల కేటాయింపుల్లో మాదిగ సామాజిక వర్గానికి వైసీపీ తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. ఇలా ప్రతి అంశంలో ఆయన మాదిగలకు అన్యాయం చేశారని వరప్రసాద్ ఆరోపించారు.


విలేకర్లతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సంక్షేమం, అభివృద్ధి రెండూ కావాలి

● ఎన్డీయే విజయంపై బీజేపీ నేతల హర్షం

తెనాలి అర్బన్, జూన్ 5: సంక్షేమంతో పాటు అభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్నారనే విషయం ఈ ఎన్నికల్లో స్పష్టమైందని బీజేపీ మీడియా కమిటీ సభ్యులు పాటిబండ్ల రామకృష్ణ చెప్పారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీయే విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెనాలి ఎమ్మెల్యేగా నాదెండ్ల మనోహర్, గుంటూరు ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల అభినందించారు. ఇక రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. రాజధాని అమరావతి, పోలవరంలను పూర్తి చేయాలని కోరారు. పార్టీ నేతలు వాసుదేవనాయుడు, యోగానందకిషోర్, యశ్వంత్ పాల్గొన్నారు.


నారా లోకేశ్, నందమూరి బాలకృష్ణలతో భాష్యం ప్రవీణ్

అగ్రనేతలను కలిసిన భాష్యం ప్రవీణ్

క్రోసూరు, జూన్ 5: పెదకూరపాడు ఎమ్మెల్యేగా ఎన్నికైన బాష్యం ప్రవీణ్ బుధవారం టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గృహానికి వెళ్ళి ఆయన ఆశీస్సులు స్వీకరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీకి మంచి మెజార్టీ లభించిందని చంద్రబాబుకు వివరించారు. నారా లోకేశ్‌ను కలుసుకొని ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని ఆయనకు చూపించారు. అనంతరం నందమూరి బాలకృష్ణ ఆశీస్సులు స్వీకరించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేయాలని వారు భాష్యం ప్రవీణ్‌కు సూచించారు.

లోకేశ్‌ను కలిసిన కొమ్మాలపాటి


టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్‌తో కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేటటౌన్, జూన్ 5 : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో బుధవారం మర్యా ద పూర్వకంగా టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టుదల, మొక్కవోని దీక్షతో మంగళగిరి నియోజకవర్గంలో రికార్డుమెజార్టీతో విజయం సాధించి చరిత్రసృష్టించారన్నారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి ఉన్నారు.

ఐదేళ్ల కష్టాల నుంచి ప్రజలకు విముక్తి

● నక్కా ఆనందబాబు


నక్కా ఆనందబాబు


కొల్లూరు, జూన్ 5: ఎన్నికల ఫలితాలు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అంశమని, ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలు పడిన కష్టాల నుంచి విముక్తి కలిగిన రోజని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. బుధవారం కొల్లూరు మండలం జువ్వలపాలెంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త వేములపల్లి రవికిరణ్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన ఆనందబాబుకు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం విజయోత్సవ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూసి బ్యాలెట్ ద్వారా జగన్మోహనరెడ్డి లాంటి వ్యక్తులకు ఓటు అనే ఆయుధంతో తమదైన శైలిలో తీర్పు ఇచ్చారన్నారు. 175 సీట్లకు 164 సీట్లలో టీడీపీ కూటమికి అఖండ విజయం చేకూర్చారన్నారు. గత ఎన్నికల్లో జగన్మోహనరెడ్డికి 151 సీట్లుతో అధికారం ఇస్తే టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. పోలీసులు సైతం వైసీపీ పాలనలో అడ్డగోలుగా వ్యవహరించడం చూశామన్నారు. ఐదేళ్లలో తమ అధినేత చంద్రబాబు వ్యక్తిగత దూషణలతో చాలా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు అక్రమ కేసులు బనాయించి జైలులో 53 రోజులు నిర్బంధించడం చూసిన రాష్ట్ర ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి చేసిన ఉద్యమం మరిచిపోలేనిదన్నారు. వైసీపీ ఇక రాజకీయ పార్టీగా ఉండదని తాళాలు వేసుకునే పరిస్థితి వారికి దాపురించిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో మా మీద బాధ్యతల భారం ఎక్కువైందని వారు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కాకుండా పరిపాలన సాగిస్తామన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, తాము ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అంకితభావంతో పని చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పునకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, జీఎల్‌జీ భగవాన్, తూనుగుంట్ల సాయిబాబా, బట్టు మల్లిఖార్జునరావు, తాతారావు, వేములపల్లి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు

● ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్


ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్, జూన్5: ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించి ఇచ్చిన అభిమానాన్ని అభివృద్ధిగా మార్చి తిరిగి వారికి ఇస్తానన్ని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బుధవారం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన పొన్నూరు ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేసారు. తన విజయానికి సహకరించిన టీడీపీ, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలకు ధన్యావాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఆశీర్వదించి ఆరో సారి శాసన సభ్యుడిగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల దుష్టపాలనను తరిమికొడుతూ నవశకానికి నాంది పలికేలా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. తన తండ్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి హాయం నుంచి తన వరకు 41 ఏళ్లుగా పొన్నూరు ప్రజలు తమ కుంటుంబానికి అండగా ఉంటూ ఆశీర్వదించారని తెలిపారు. ప్రస్తుతం కూడా అదే అభిమానాన్ని చాటుకుని ప్రజాస్వామ్యాన్ని గెలిపించారన్నారు. ప్రజలు ఇచ్చిన ఉత్సాహంతో వచ్చే ఐదేళ్లు పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట ఇచ్చారు.


మాట్లాడుతున్న జీవీ ఆంజినేయులు , మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

అఖండ విజయాన్ని అందించారు

● జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్ 5: రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని గుర్తు పెట్టుకుని ప్రజలు కూటమికి 164 సీట్లుతో అఖండ విజయం అందించారని ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావుతో బుదవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజినేయులు మాట్లాడుతూ రికార్డు స్థాయిలో మెజార్టీ అందించి ప్రజలు పట్టం కట్టారని ఇది ప్రజా విజయం అని తెలిపారు. పల్నాడు ప్రజలతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. చరిత్రాత్మక గెలుపును నేను ఎప్పటికీ మరిచి పోనని, ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ఇక్కడ ఐదుసార్లు పోటీచేసి, మూడు సార్లు గెలుపొందానని చెప్పారు. ప్రజలు నాయకులు సహకారంలో వినుకొండను అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. వినుకొండలో మంచినీటి సమస్య పరిష్కరిస్తామని, ఇంటింటికి కుళాయి నీరు అందిస్తామని, ఘూట్‌రోడ్డు నిర్మిస్తామని, కొండపై దేవాలయం నిర్మిస్తామని, వాటర్ గిడ్ ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి మంచి నీరు అందిస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన ఎంపీ, ఎమ్మెల్యేలు చక్కగా పనిచేస్తారని, తప్పనిసరిగా బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో పాటు, వరికిపూడి సెల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుందని, ఇద్దరు కలిసి పనిచేస్తారని రానున్న రోజుల్లో ప్రజలందరికి మంచి జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో మీసాల మురళీ కృష్ణ, ఆయూబ్ ఖాన్, నన్నేసా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జీవీ ఆంజనేయులుని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161, 173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



యరపతినేని శ్రీనివాసరావును శాలువాతో సత్కరిస్తున్న జంగా కృష్ణమూర్తి

యరపతినేనిని సత్కరించిన జంగా

పిడుగురాళ్ల, జూన్ 5: గురజాల శాసనసభ్యుడిగా 4వ సారి ఎన్నికైన టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావును బుధవారం జంగా కృష్ణమూర్తి సత్కరించారు. గుంటూరులోని యరపతినేని కార్యాలయంలో జంగా కృష్ణమూర్తి, జంగా వెంకట కోటయ్య, తదితరులు కలిసి యరపతినేనికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి ప్రాంతాలకు చెందిన పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలతో పాటు తెలుగు మహిళలు యరపతినేనిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



టీడీపీ గెలుపుపై అమెరికాలో సంబరాలు చేసుకుంటున్న వీవీ నాగేశ్వరరావు, తదితరులు

టీడీపీ గెలుపుపై అమెరికాలో సంబరాలు

పిడుగురాళ్ల, జూన్ 5: ఏపీలో టీడీపీ గెలుపుతో పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గెలుపొందడంపై అమెరికాలోని న్యూజెర్సీలో పల్నాడు వాసులు సంబరాలు చేసుకున్నారు. బుధవారం న్యూజెర్సీలోని సెలబ్రేషన్స్ కమ్యూనిటీ సౌత్ ఫ్లోఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో పిడుగురాళ్లతో పాటు మరికొన్ని ప్రాంతాలకు చెందిన తెలుగువారంతా సంబరాలు జరుపుకున్నారు. వీవీ.నాగేశ్వరరావు, వీ.రుచిత్‌కుమార్, సీహెచ్ శంకరబాబు, వీజీ. కృష్ణమోహన్, జి వెంకటేశ్వరరావు, యాజీ.కృష్ణారావు, ఎస్.నారాయణరావు, ఎస్ వెంకట రాజం, పీ.తిరుమలరావు, ఆర్.శ్రీనివాసరెడ్డి, గోపిరాజుతో పాటు పలువురు తెలుగువారు చంద్రబాబు గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు.

కష్టపడ్డారు.. బ్రహ్మారెడ్డిని అసెంబ్లీకి పంపారు

● తొలిసారి వెన్నంటి వున్న రెంటచింతల మండలం..

రెంటచింతల,జూన్ 5 : మార్చి 16న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కుటుంబీకులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. బ్రహ్మారెడ్డికి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంటూ పదే పదే కోరిన తీరు ఓటర్లను ఆలోచింప చేసింది. వివిధరకాల సమస్యలతో బాధపడే వారికి చేతనైంత ఆర్థిక సహాయం చేయడం అక్కున చేర్చుకుని సాధక బాధలను వింటూ భరోసా కల్పించారు. మొదటి నుంచి బ్రహ్మారెడ్డి తన గెలుపుపై పూర్తి ధీమాతోనే వున్నారు. పార్టీ నేతలు ఎవరు కలిసినా చంద్రబాబు నాల్గవ సారీ సీఎం కావడం ఖాయమంటూ పేర్కొంటూనే మనం గెలుపు తీరానికి చేరతామని చెబుతున్నారు.

అన్ని మండలాల్లో టీడీపీకి వచ్చే మెజార్టీని లెక్క గట్టారు. కానీ రెంటచింతల మండలం వచ్చే సరికి స్పష్టంగా చెప్పలేకపోయారు. 2019 ఎన్నికల్లో వైసీపీకి మండల వ్యాప్తంగా 5551 ఓట్ల మెజార్టీ వచ్చింది. వాటిలో ఎంతో కొంత మెజార్టీ తగ్గించగలం అనే నమ్మకాన్ని శ్రేణుల్లో కలిగించేవారు. కానీ అనూహ్యంగా 42 ఏళ్ల టీడీపీ చరిత్రలో 2909 ఓట్ల మెజార్టీ బ్రహ్మారెడ్డికి రావడం విశేషం.. కుటుంబీకులంతా ప్రచారంలోనే మునిగిపోవడమే ఇందుకు కారణం. రెంటాల గ్రామం ఎల్లప్పుడూ వైసీపీకి కంచుకోటే.. అలాగే తుమ్మకోట టీడీపీకి కానీ రెంటచింతల టౌన్‌లో 873 ఓట్ల మెజార్టీ టీడీపీకి రావడం గమనార్హం. ఈ గ్రామంలో 2019లో 2551 ఓట్ల మెజార్టీ వైసీపీకి వచ్చింది.



సత్తెనపల్లి నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన కన్నా లక్ష్మీనారాయణకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగోతు శౌరయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరిలు శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. - నకరికల్లు

కన్నాను కలిసిన పలువురు నేతలు

సత్తెనపల్లి, జూన్ 5 : సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన టీడీపీ, జనసేన నేతలతో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నేతలు బుధవారం గుంటూరులో కన్నా లక్ష్మీనారాయణను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ చరిత్రలో సత్తెనపల్లి పట్టణంలో పది వేల ఓట్లకు పైగా కన్నా మెజార్టీ సాధించటం అభినందనీయమన్నారు. భవిష్యత్ కన్నా లక్ష్మీనారాయణ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. కన్నాను కలసి అభినందించిన వారిలో ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, డీ కాశి, బొర్రా వెంకట అప్పారావు, మారెళ్ళ మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.



గురజాలలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న కూటమి నేతలు

కూటమి నేతల సంబరాలు

గురజాలటౌన్, జూన్ 5: పట్టణంలోని శ్రీరాంపురం రోడ్డులో బుధవారం కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. యరపతినేని భారీ మెజార్టీతో గెలుపొందడంతో కేక్‌ను కట్ చేశారు. అనంతరం భారీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పోటు నాగేశ్వరరావు, శివనాగు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నెల్లూరి మల్లయ్య, జనసేన నేతలు బడిదెల శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో కూటమి విజయోత్సవ ర్యాలీలు కొనసాగుతూనేవున్నాయి. బుధవారం మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు.

దాచేపల్లి: కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీని సాధించడంతో పాటు ఈ నెల 9వ తేదీన చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని పురస్కరించుకొని టీడీపీ, జనసేన కార్యకర్తలు కేక్‌ను కట్‌చేశారు. ఇరికేపల్లి గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులంతా చంద్రబాబు, పవన్‌కల్యాణ్, యరపతినేని చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు.

సత్తెనపలి: సత్తెనపల్లి నియోజక వర్గంలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయం సాధించటంతో తెలుగుమహిళలు బుధవారం కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో విజయోత్సవాలు జరుపుకున్నారు. చంద్రబాబు, కన్నా చిత్రపటాలకు, ఎన్‌టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకంచేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సత్తెన పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. రఘురామ్ నగర్‌కు చెందిన తెలుగు మహిళలు పలువురు టీడీపీ నేతలు, కార్యక్రమంలో పాల్గొన్నారు.



సత్తెనపల్లి టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు, కన్నా చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తెలుగు మహిళలు

గురజాల చరిత్రను తిరగరాసిన

యరపతినేని

● ప్రతి పోలింగ్ బూత్‌లోనూ టీడీపీదే హవా

● వైసీపీ అడ్డాలోనూ ఫ్యానుకి ఎదురుగాలి

● ఓట్ల లెక్కింపులో మొదటి రౌండు నుంచే ఆధిక్యత



ఆర్ఓ నుంచి ఎన్నికైన ధ్రువపత్రాన్ని అందుకుంటున్న యరపతినేని

పిడుగురాళ్ల, జూన్ 5: గురజాల నియోజకవర్గ చరిత్రలో 2024 ఎన్నికలలో టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావుకు ప్రజలు పట్టంకట్టారు. 30 ఏళ్లగా టీడీపీలో సీనియర్ నాయకుడిగా వున్న యరపతినేనికి ఈ ఎన్నికలలో భారీ మెజారిటీ లభించింది. పోలింగ్ సరళి మొదటి నుండి సైలెంట్‌గా సాగింది. అయితే ఊహించనివిధంగా టీడీపీ అధికారంలోకి రావడంతో పాటు గురజాలలో యరపతినేని శ్రీనివాసరావుకు భారీ ఆధిక్యత లభించింది.

ఆధిక్యత ఇలా.. గురజాల పట్టణంతో పాటు గొట్టిముక్కల, సమాధానంపేట, గురజాల, పులిపాడు, చర్లగుడిపాడు, దైద, గంగవరం, మాడుగుల తదితర గ్రామాలలో 6475 ఓట్ల మెజారిటీ లభించగా, మాచవరం మండలంలోని చెన్నాయపాలెం, వేమవరం, గంగిరెడ్డిపాలెం, మాచవరం, కొత్తపాలెం, మల్లవోలు, పిల్లుట్ల, రేగులగడ్డతో పాటు మరికొన్ని గ్రామాలలో 3,445 ఓట్ల మెజారిటీ లభించింది. అదేవిధంగా పిడుగురాళ్ల మండలంలోని జానపాడు, వీరాపురం, కామేపల్లి, బ్రాహ్మణపల్లి, చినఅగ్రహారం, పెదఅగ్రహారం, గుత్తికొండ, చెన్నాయపాలెం, న్యూవెల్లంపల్లి మరికొన్ని గ్రామాలలో 1210 ఓట్ల ఆధిక్యత లభించింది. దాచేపల్లి మండలంలోని పెదగార్లపాడు, కేశానుపల్లి, తక్కెళ్లపాడు, నడికూడి, నారాయణపురం, గామాల పాడు, మాదినపాడు, తంగెడతో పాటు దాచేపల్లి పట్టణంతో కలిపి 8,075 ఓట్ల ఆధిక్యత లభించింది. పిడుగురాళ్ల పట్టణంలో 9,860 ఓట్ల మెజారిటీ యరపతినేనికి లభించింది. పోస్టల్ బ్యాలెట్‌తో పాటు మొదటిరౌండ్ నుండే ప్రతి గ్రామంలోనూ టీడీపీకే ఆధిక్యత కనిపించింది. గత ఎన్నికల్లో వైసీపీకి పట్టున్న మోర్జం పాడు, కరాలపాడు, తుమ్మలచెరువు, కోనంకి గ్రామాల్లోంల ఆధిక్యత తగ్గింది. మొత్తం మీద ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటర్లు చావుదెబ్బ కొట్టారు.

యరపతినేనికి లభించిన ఆధిక్యత ఇలా...

గురజాల మండలంలో 6475 ఓట్లు, దాచేపల్లి మండలంలో 8075 మాచవరం మండలంలో 3445 పిడుగురాళ్ల పట్టణంలో 9860 పిడుగురాళ్ల రూరల్‌లో 1210, పోస్టల్ బ్యాలెట్‌లో 420 ఓట్ల ఆధిక్యత లభించింది.

భాష్యం ప్రవీణ్‌కు ఘన సత్కారం



భాష్యం ప్రవీణ్‌తో కేక్ కట్ చేస్తున్న వేగుంటరాణి తదితరులు

క్రోసూరు, జూన్5: పెదకూరపాడు ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారంచేయనున్న భాష్యం ప్రవీణ్‌ను బుధవారం తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంటరాణి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. పలువురు తెలుగు మహిళలతో కలసి ఆమె గుంటూరులోని భాష్యం ప్రవీణ్ కార్యాలయంనకు వెళ్లి ప్రవీణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భాష్యం ప్రవీణ్‌తో విజయోత్సవ కేక్‌ను కట్ చేయించారు. అనంతరం శాలువా, బొకేను అందజేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ప్రవీణ్ వారిని కోరారు.

మొక్కుబడులు చెల్లించుకున్న విద్యా నగర్ మహిళలు

పెదకూరపాడు ఎమ్మెల్యేగా భాష్యం ప్రవీణ్ విజయం సాధించటంతోపాటు రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చినందుకు క్రోసూరులోని విద్యానగర్ మహిళలు బుధవారం సిద్దిపాలెం ఆంజనేయ స్వామికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. విద్యానగర్ నుంచి సిద్దిపాలెం ఆంజనేయస్వామి దేవాలయం వరకు పాదయాత్రగా వెళ్ళిన మహిళలు పొంగళ్ళుచేసి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబునాయుడుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కర్నాటి కృష్ణారావుతో పాటు శివకుమారి, బోడెపూడి మధులత, విజయలక్ష్మి, హనుమాయమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేట: పెదకూరపాడు నియోజక వర్గం నుంచి భారీ మెజార్టీతో విజయంసాధించిన భాష్యం ప్రవీణ్‌ను టీడీపీ అచ్చంపేట మండల నేతలు బుధవారం ఘనంగా సత్కరించారు. గుంటూరులోని బాష్యం ప్రవీణ్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండలానికి చెందిన అనేకమంది ఆయనను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, వెనిగండ్ల కోటయ్య, పాటిబండ్ల బాపిరాజు, ఎస్‌కే కాసుల, నల్లమేకల వెంకటేశ్వర్లు, మొక్కపాటి గిరిబాబు. యడ్లపల్లి బుచ్చిబాబు, బత్తుల శ్రీనివాసరావు, సందెపోగు సమేలు, సాంబశివుడు, సందెపోగు కిరణ్, కోట చంటి తదితరులు పాల్గొన్నారు.



భాష్యం ప్రవీణ్‌ను సన్మానిస్తున్న అచ్చంపేట మండల టీడీపీ నాయకులు

పాలకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

● కాంగ్రెస్ పార్టీ మాచర్ల ఇన్‌చార్జి రామచంద్రారెడ్డి

మాచర్లటౌన్, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన పాలకులు అభివృద్ధిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ సాధించిన జూలకంటి బ్రహ్మారెడ్డికి, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు ఆయన అభినందనలు తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలో వరికపూడిశెల, ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి అభివృద్ధిపథంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో కొమ్ము కోటేశ్వరరావు, షేక్ అలీ, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

రెంటచింతల,జూన్ 5 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పనైపోయిందని భావించకుండా వాటిని సంరక్షించేందుకు కృషిచేయాలని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టర్ వైస్ ప్రసిడెంట్ ఎంఎస్ఎన్ రాజు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఫ్యాక్టరీలోని 2 ఎకరాల్లో 2 వేల మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీఎంలు రామకృష్ణారెడ్డి,డీజీఎం మల్లికార్జునరావు, వేణుగోపాలరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు. ఉపాధిహామీ ఏపీవో జయచంద్ర, ఎంపీడీవో శంకరరావు, ఆశాఖ సిబ్బంది పలువురు మొక్కలు నాటారు.

కూటమి విజయంతో ఎన్‌ఆర్‌ఐల పాదయాత్ర

దుర్గి, జూన్ 5: ఐదేళ్లుగా అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను గాడిలో పెట్టేందుకు నీతి, నిజాయితీ గల చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారని ఎన్‌ఆర్‌ఐలు అన్నారు. బుధవారం మండలంలోని అడిగొప్పుల నుంచి నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి సహించలేక నెలల తరబడి ఉద్యోగాలకు సెలవులు పెట్టి టీడీపీ గెలుపే ధ్యేయంగా కృషి చేశామన్నారు.

మండలంలో 8 వేలకు పైగా మెజారిటీ

దాచేపల్లి, జూన్ 5: గతంలో ఎన్నడూ లేనివిధంగా సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ భారీ మెజారిటీ సాధించింది. ఏకపక్షంగా సాగిన ఎన్నికలలో మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో 909 మెజారిటీ లభించగా, దాచేపల్లి పట్టణంలో 2,873 ఓట్లు మెజారిటీ సాధించింది. అదేవిధంగా కేశానుపల్లిలో 532, తక్కెళ్లపాడులో 429, నడికూడిలో 731, నారాయణపురంలో 1253, గామాలపాడులో 829, పొందుగలలో 282, శ్రీనివాసపురంలో 157, రామాపురంలో 15, భట్రుపాలెంలో 89, కాట్రపాడులో 47, మాదినపాడులో 182, కొత్తూరులో 70, సారంగపల్లి అగ్రహారంలో 121, తంగెడలో 398 ఓట్ల మెజారిటీ రాగా, వైసీపీకి ఇరికేపల్లిలో 200, ముత్యాలంపాడులో 705 ఓట్ల మెజారిటీ లభించింది. దాచేపల్లి మండలంలో వైసీపీకి 23,730 ఓట్లు రాగా, టీడీపీకి 31,805 ఓట్లు లభించాయి. మొత్తం మీద టీడీపీకి 8,075 ఓట్ల ఆధిక్యత సాధించింది. మునుపెన్నడూ లేనివిధంగా ఆధిక్యతను సాధించింది. కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా చేసిన పోరాటంతోనే ఇంతటి భారీ ఆధిక్యత సాధించింది.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడొద్దు

సత్తెనపల్లి, జూన్ 5 : సత్తెనపల్లి నియోజక వర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎవ్వరూ కూడా కక్షసాధింపు చర్యలకు పాల్పడ వద్దని సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి విజేత కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విధ్వంసం టీడీపీ విధానం ఎంత మాత్రం కాదన్నారు. వైసీపీ అరాచక పాలన అంతం కోసం టీడీపీ అలుపెరగని పోరాటం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి రేపటితరం భవిష్యత్ పైనే ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని కన్నా సూచించారు.

వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు

సత్తెనపల్లి, జూన్ 5: వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల పై పన్నుల భారం వేయటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా చేశారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలనలో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలంతా ఒకే అభిప్రాయంతో కూటమికి ఓటు వేసి వైసీపీకి బుద్ధి చెప్పారన్నారు.

రూ. 10 వేల విలువైన మద్యం స్వాధీనం

దాచేపల్లి, జూన్ 5: అనుమతిలేని తెలంగాణ మద్యంను బుధవారం పోలీసులు స్వాధీనపరచుకున్నారు. దాచేపల్లిలోని ముత్యాలంపాడు రోడ్డులో పాడుబడిన గృహాలలో దాచిన అక్రమ మద్యం 86 సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ 10 వేల రూపాయలు వుంటుందని పోలీసులు వివరించారు. ఈ మేరకు మద్యం కలిగిన వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు..

మాచవరం, జూన్ 5: మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె సురేష్‌బాబు బుధవారం తెలిపారు. పాఠశాలకు చెందిన సీహెచ్ నందిని, కే.చైతన్యలక్ష్మీలు ఇటీవల జరిగిన స్కాలర్‌షిప్ పరీక్షలలో ఎంపికైనట్లు హెచ్‌ఎం తెలిపారు. ఏడాదికి రూ.12 వేలు చొప్పున ఇంటర్ విద్య వరకు స్కాలర్‌షిప్ వస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్, విద్యార్థినులు అభినందనలు తెలియజేశారు.

నకరికల్లు: ఎన్ఎంఎంఎస్‌కు ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో ప్రసాదరావు తెలిపారు. దేచవరం మోడల్ స్కూల్‌కు చెందిన ముప్పూరి సులక్షణ, గుండ్లపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన షేక్ దాచేపల్లి సమీర్, ఉప్పుతోళ్ళ మౌనిక, పుసులూరి అక్షయ, నకరికల్లు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఒడితే స్వాత్రికి, కండ్లకుంట హైస్కూల్‌కు చెందిన మొగిలిపాలెం ప్రణీతరాజులు ఎంపికయ్యారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు విద్యార్థులను అభినందించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్

మాచర్ల రూరల్, జూన్ 5: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మాచర్ల జూనియన్ సివిల్ కోర్టు న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్ అన్నారు. పర్యావరణ దినోత్సవంలో భాగంగా బుధవారం పట్టణంలోని నగరవణంలో అటవీ శాఖ, న్యాయ సేవకమిటి ఆధ్వర్యాన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి వాటి పరిరక్షించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. 200 మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఏజీపీ గొర్రె వెంకటేశ్వర్లు, న్యాయవాదులు కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, రామారావు, రామకృష్ణ, మొట్టు గోవిందరెడ్డి, గురు ప్రసాద్, పొన్నబాబు, అటవీశాఖాధికారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్

వెల్దుర్తిలో.. మండల కేంద్రమైన వెల్దుర్తి కస్తూర్బా బాలికల విద్యాలయంలో బుధవారం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంగాభవానిబాయి విద్యార్థినులకు పర్యావరణంపై వివరించారు. అనంతరం మొక్కలు నాటారు.

జూలకంటి కుటుంబానికి

కంచుకోటగా నిలిచిన తుమ్మకోట

● నాడు తల్లి.. నేడు తనయుడి గెలుపునకు కృషి

● అన్నింటా అండగా నిలుస్తూవస్తున్న ఓ సామాజిక వర్గం

మాచర్లటౌన్, జూన్ 5: మాచర్ల నియోజకవర్గంలో తుమ్మకోట గ్రామం జూలకంటి కుటుంబానికి కంచుకోటగా నిలుస్తూ వస్తుంది. ఆ గ్రామంలోని ఓ సామాజిక వర్గం జూలకంటి దుర్గాంబ నుంచి ఆమె కుమారుడు బ్రహ్మారెడ్డి వరకు ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ, అండదండలందిస్తూ వస్తున్నారు.

1999 ఎన్నికల్లో జూలకంటి దుర్గాంబ పోటీ చేయగా ఆమె ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిన్నెల్లి లక్ష్మారెడ్డిని తుమ్మకోట గ్రామంలోని కూడా రాకుండా ఆ సామాజికవర్గం వారు అడ్డుకున్నారు. ఆ ఎన్నికల్లో దుర్గి మండలంలోని అడిగొప్పుల, ముటుకూరు, ఓబులేశునిపల్లె, ధర్మవరం గ్రామాలు దుర్గాంబకు అత్యధిక మెజార్టీ తెచ్చాయి. అలాగే రెంటచింతల మండలంలోని తుమ్మకోట గ్రామంలో రీపోలింగ్ జరిగినప్పటికీ దుర్గాంబ విజయం సాధించింది. ఆ గ్రామంపై కక్ష కట్టిన పిన్నెల్లి లక్ష్మారెడ్డి పోలీసు బలగాలతో లాఠీచార్జి చేయించినా ఎదురొడ్డి రక్తం చిందించి జూలకంటి కుటుంబానికి ఆ సామాజికవర్గంవారు కంచుకోటగా నిలిచారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో పూర్తిగా బ్రహ్మారెడ్డికి మద్దతు తెలుపుతూ వైసీపీ అకృత్యాలను అడ్డుకొని భారీ మెజార్టీ వచ్చేందుకు శ్రమించారు. జూలకంటి కుటుంబానికి తుమ్మకోట గ్రామస్థులు అందించిన సహకారం మరువలేనిది. ఇటీవల కొన్ని ఘటనల్లో సుమారు 150 మంది కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడ్డారు. అలాగే అతి చిన్న గ్రామమైన పాలువాయిగేటులో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని రౌడీ గ్యాంగ్ ఈవీఎం ధ్వంసం చేసి అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేయడంతో ఆగ్రహించిన గ్రామస్థులు రామకృష్ణారెడ్డిని, అతని అనుచరులను తరిమికొట్టి టీడీపీకి మెజార్టీ తెచ్చారు. అలాగే మాచర్ల మండలంలో కంభంపాడు ఇదే కోవకు చెందిందే. కారంపూడి మండలంలోని చింతపల్లి, పేటసన్నిగండ్ల, వేంపకంపల్లి, ఒప్పిచర్ల, కారంపూడి పట్టణంలలో ఆ సామాజిక వర్గీయులే ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేశారు. వెల్దుర్తి మండలంలోని బోదలవీడు, లోయపల్లి గ్రామాల్లోనూ జూలకంటికి అండగా నిలిచారు.



బ్రహ్మారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సురేష్ యాదవ్ తదితరులు

మాచర్లను అభివృద్ధిపథంలో నడిపించండి

● తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్

కారంపూడి, జూన్ 5: మాచర్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించాలని జూలకంటి బ్రహ్మారెడ్డిని తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ కోరారు. బుధవారం గుంటూరులోని బ్రహ్మారెడ్డి నివాసానికి చేరుకొని భారీ మెజార్టీతో గెలిచినందుకు పుష్పగుచ్ఛాలు అందించి బ్రహ్మారెడ్డికి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు మాచర్లలో రౌడీ రాజ్యం నెలకొందని, ప్రతి వ్యాపారి పీఆర్కే ట్యాక్స్ కట్టాల్సి వచ్చిందని, హింసించి వసూలు చేశారని బ్రహ్మారెడ్డి వద్ద వాపోయారు. మీ గెలుపుతో మాచర్ల ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారని, మాచర్లకు మంచిరోజులు వచ్చాయంటున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ గుఠ్రపుసాల శ్రీనివాస్ యాదవ్, మిర్యాల నేత బత్తుల శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

నేర చరిత్ర కలిగిన వారిపై రౌడీ షీట్లు

● పల్నాడుజిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాలు

నకరికల్లు, జూన్ 5 : నేర చరిత్ర కలిగిన వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని పల్నాడుజిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ ఆదేశాలు జారీచేశారు. బుధవారం ఆమె నకరికల్లు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఎన్నికల ఫలితాల రోజైన మంగళవారం జరిగిన ప్రతి సంఘటన పై కేసులు నమోదు చేశామని పోలీసు అధికారులు ఎస్పీకి తెలిపారు. ఆ కేసుల్లో ముద్దాయిలను తొందరలో అరెస్టు చేస్తామని తెలిపారు. బుధవారం స్టేషన్‌లో ఎన్ని కేసులు నమోదయ్యాయి?, ఎంత మంది ముద్దాయిలు ఉన్నారు, అరెస్టు కావాల్సిన వారు ఎంత మంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అల్లర్లు జరిగిన కేసుల్లో బాధ్యులను పట్టుకొని జైలుకు పంపిస్తామన్నారు. ఆస్తులను ధ్వంసం చేసినా, వ్యక్తి గత దాడులకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరికలు జారీ చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో విద్వేషాలు, రెచ్చగొట్టే పోస్టులుపెట్టే వారిపై కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌ల వద్ద పోలీసు పికెట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ట్రబుల్ మాంగర్, రౌడీ షీటర్ల మీద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందన్నారు. వాహనాలను నడిపే వారు సంబంధించిన అన్ని పత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే జైలు తప్పదన్నారు. సత్తెనపల్లి రూరల్ సీఐ, నకరికల్లు ఎస్ఐలతో ప్రత్యేకంగా సమావేశమై వివరాలను సేకరించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి కే రవీంద్ర రత్నాకర్

ప్రజలు ఆరోగ్య అంశాలు పాటించాలి

● జిల్లా మలేరియా అధికారి కే.రవీంద్ర రత్నాకర్

సత్తెనపల్లి, జూన్ 5 : సత్తెనపల్లి పట్టణంలోని ప్రజలు ఆరోగ్య అంశాలను పాటించాలని జిల్లా మలేరియా అధికారి కే.రవీంద్ర రత్నాకర్ అన్నారు. పట్టణంలోని జెండా చెట్టు బజారులో మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నిర్మూలనకు తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి వివరించారు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ చర్యల గురించి తెలియ జేశారు. మలేరియా, డెంగీ, చికున్ గున్యా తదితర వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రోశయ్య, రాజేష్‌పాల్, నాగమల్లేశ్వరరావు, కిరణ్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రాజీనామా

రెంటచింతల,జూన్ 5 : పల్నాట ప్రముఖ శైవక్షేత్రం కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలోని గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి బుధవారం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేసినట్లు పేర్కొంటూ ఆ లేఖను ఈవో నెమలిరెడ్డికి పంపానన్నారు. కిందటేడాది నవంబర్‌లో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మారెడ్డి ఇప్పుడు రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది .టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయనే ముందుగా రాజీనామా చేసి గౌరవంగా తప్పుకుంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

కాసు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో..

గురజాలటౌన్, జూన్ 6: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఇప్పటికైనా మహేష్‌రెడ్డి బుద్ధి తెచ్చుకొని నడుచుకోవాలని జనసేన గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటికం సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్న నువ్వు రాజకీయాలకుదూరంగా ఉండాలని మహేష్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. యరపతినేని శ్రీనివాసరావు సారధ్యంలో గురజాల నియోజకవర్గాన్ని ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ ప్రజలను మరిచిపోను: జీవీ

వినుకొండ, జూన్ 5: క్లిష్ట సమయంలో వినుకొండ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అద్భుత విజయాన్ని, ప్రజలను మర్చిపోనని కూటమి ఎమ్మెల్యే విజేత జీవీ ఆంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా 30267 ఓట్లతో అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా జీవీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బెదిరింపులు, అకృత్యాలకు ఎదురునిలిచి తిరుగులేని విజయం అందుకోవడం కూటమి నాయకుల పోరాటాని ఇది నిదర్శనమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం, రాజకీయ నాయకులుగా కాకుండా సేవకుడిగా పనిచేస్తాం. శాంతి భద్రతలను కాపాడుతాం అన్నారు. పల్నాడు ప్రజలకు, కూటమి నాయకులకు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుకు ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో పోలైన ఓట్ల వివరాలు

వినుకొండ నియోజకవర్గంలో మొత్తం 2,64,559 ఓటర్లు ఉండగా ఏప్రిల్ 13 తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 2,36,036 మంది ఓటర్లు, ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా మరో 2702 మంది ఉద్యోగులు ఓటు వేశారు. జూన్ 4 తేదీన జరిగిన కౌంటింగ్‌లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు, వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుపై 30,267, పోస్టల్ బ్యాలెట్ 1625 కలిపి మొత్తం 31,892 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పోలింగ్ బూతులవారీగా వివరాలు ఇలా ఉన్నాయి.

రౌండ్	టీడీపీ	వైసీపీ	మెజార్టీ	రౌండ్	టీడీపీ	వైసీపీ	మెజార్టీ
1	5137	5003	134 టీడీపీ	12	6106	4633	1473 టీడీపీ
2	5662	6016	354 వైసీపీ	13	5948	5334	614 టీడీపీ
3	5630	5839	209 వైసీపీ	14	6229	3205	3024 టీడీపీ
4	5646	4141	1505 టీడీపీ	15	7840	4657	3183 టీడీపీ
5	6457	4989	1468 టీడీపీ	16	7339	4878	2461 టీడీపీ
6	5901	4141	1760 టీడీపీ	17	6658	4527	2131 టీడీపీ
7	5683	5617	66 టీడీపీ	18	6513	4630	1883 టీడీపీ
8	6123	4461	1662 టీడీపీ	19	4730	4005	725 టీడీపీ
9	6937	4578	2359 టీడీపీ	20	5727	3919	1808 టీడీపీ
10	7097	4937	2160 టీడీపీ	21	5501	4178	1323 టీడీపీ
11	4820	5509	689 టీడీపీ	22	2129	1553	596 టీడీపీ

నరసరావుపేటలో ప్రజలు చరిత్ర సృష్టించారు

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు

నరసరావుపేట టౌన్, జూన్ 5: నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజలు చరిత్ర సృష్టించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి నరసరావుపేటలో టీడీపీ జెండా ఎగరవేయలేకపోయామని కొంతమంది ప్రాణాలు కోల్పోయిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 2024లో దాదాపు 20 వేల మెజారిటితో బీసీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబును గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజావేదిక కూల్చిన దుర్మార్గుడు జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు క్షమించరని, 2024 ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూశారని, ఆ ఫలితాలు బ్రహ్మాండంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలో తెలుగువారందరూ పండగ చేసుకున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడు కలయిక అద్భుతం అని, అందుకనే 164 అసెంబ్లీలో విజయం సాధించారన్నారు. రూ.3వేలు పెన్షన్ ఇస్తారని చెప్పి 60 నెలలు రూ.30 వేలు ఇవ్వకుండా జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. దివ్యాంగులు సత్తాచాటారని అన్నారు. ప్రజాధనం లూటీ చేశారని ఆరోపించారు. పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో ప్రజలు బ్రహ్మారథం పట్టారని అన్నారు. చంద్రబాబునాయుడు కేంద్రంలో చక్రం తిప్పుతారని అన్నారు. మంగళగిరిలో కూడా నారా లోకేశ్ అధిక మెజారిటీతో ప్రజలు గెలిపించారన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలు పగలగొడితే హైకోర్టులో ఊరటకల్గితే సుప్రీమ్‌కోర్టులో ప్రశ్నించారంటే ఇలాంటి దుర్మార్గుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన అవినీతిని బయట పెడతామని హెచ్చరించారు.

కూటమి గెలుపుతో టీడీపీ శ్రేణుల సంబరాలు

కారుమంచి (శావల్యాపురం) జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపుతో టీడీపీ శ్రేణులు సంబరాలలో మునిగిపోయాయి. మండలంలోని కారుమంచి గ్రామంలో కూటమికి అత్యధికంగా 604ఓట్లు మెజారిటీ రావడంతో కారుమంచి సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామదేవత అంకమ్మతల్లి దేవాలయంలో కార్యకర్తలు 101 టెంకాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆనందోత్సాహాలతో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

చౌడేశ్వరి దేవి ఆలయంలో పూజలు

రొంపిచర్ల, జూన్ 5: మండలంలోని రొంపిచర్ల చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో బుధవారం పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి విజయం సాధించటంపై పూజలను నిర్వహించారు. పిడుగురాళ్ళకు చెందిన కేఎన్ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్‌రావు ఆధ్వర్యంలో 108 కొబ్బరి కాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబుతోనే సాధ్యమని వారు తెలిపారు.

సచివాలయ ధ్వంసంపై కేసులు నమోదు

ఈపూరు, జూన్ 5: మండలంలోని కొచ్చెర్లలో సచివాలయంలోకి కొందరు యువకులు వెళ్ళి ఫర్నిచర్, కంప్యూటర్ సామాన్లు ధ్వంసం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య పిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఎస్‌కే మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు. కార్యదర్శి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా ముప్పాళ్ళలో కారుపై రాళ్ళు, కర్రలతో దాడిచేసినట్లు గ్రామానికి చెందిన పులుకూరి వెంకట్రావు పిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కొచ్చెర్ల, అంగలూరు, ముప్పాళ్ళ గ్రామాలలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామన్నారు.

ప్రత్తిపాటికి పట్టణ ఓటర్ల వెన్నుదన్ను





రిటర్నింగ్ అధికారి నారదముని నుంచి డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న ప్రత్తిపాటి పుల్లారావు, ప్రత్తిపాటిని సత్కరిస్తున్న టీడీపీ శ్రేణులు

చిలకలూరిపేట, జూన్ 5: చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఫలితాలను విశ్లేషించగా చిలకలూరిపేట పట్టణ ఓటర్లు టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన ప్రత్తిపాటి పుల్లారావుకు వెన్నుదన్నుగా నిలిచారు. ప్రత్తిపాటికి తన సమీప వైసీపీ అభ్యర్థి కావటి మనోహర నాయుడుపై 33,262ఓట్ల ఆధిక్యత లభించింది. ఇందులో పట్టణ పరిధిలోనే ప్రత్తిపాటికి 16,860 ఓట్ల ఆధిక్యత లభించింది. 132వ నెంబరు 205 నెంబరు వరకు ఉన్న మొత్తం 76 పట్టణ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్తిపాటికి 41,035ఓట్లు లభించగా మనోహర్ నాయుడుకు 24,175ఓట్లు లభించాయి. ప్రత్తిపాటికి పట్టణంలో 16,860ఓట్ల ఆధిక్యత లభించింది. 219 ఎన్నికల్లో పట్టణంలో వైసీపీకి 7,880 ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఈ సారి దానిని అధిక మించి 16వేలకు పైగా ఓట్ల ఆధిక్యత ప్రత్తిపాటికి లభించింది. కాగా పట్టణ పరిధిలో పురుషోత్తమపట్నంలో ఉన్న ఆరు పోలింగ్ కేంద్రాల్లో టీడీపీకి 3,320 ఓట్లు రాగా వైసీపీకి 1790 ఓట్లు లభించాయి. ఇక్కడ ఉన్న మొత్తం ఆరు పోలింగ్ కేంద్రాల్లో టీడీపీకి 1530 ఓట్ల ఆధిక్యత టీడీపీకి లభించింది. పురుషోత్తమపట్నం మాజీ మంత్రి, వైసీపీ రజిని స్వగ్రామం. కాగా పట్టణంలో ఉన్న పండరీపురంలో నాలుగు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లు టీడీపీకి బ్రహ్మారథం పట్టారు. కేంద్రాల పరిధిలో టీడీపీకి 2,346 ఓట్లు రాగా వైసీపీకి 701 ఓట్లు లభించాయి. ఇక్కడ టీడీపీకి 1,645 ఓట్ల ఆధిక్యత లభించింది. టీడీపీకి 26వ వార్డు పరిధిలోని గంటలమ్మ చెట్టు ప్రాంతంలోని 183వ పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 835ఓట్లు లభించాయి. పురుషోత్తమపట్నంలోని 137వ నెంబరు కేంద్రంలో 817, 135వ నెంబరు కేంద్రంలో 773, పట్టణంలోని వాసవి నగర్‌లో ఉన్న 155వ నెంబరు పోలింగ్ కేంద్రంలో 719 ఓట్లు లభించాయి. పట్టణంలోని ఆర్‌వీఎస్ స్కూల్ పరిధిలో ఉన్న 188 పోలింగ్ కేంద్రంలో 751 ఓట్లు అత్యధికంగా లభించాయి.

చిలకలూరిపేట మండలంలో....

చిలకలూరిపేట మండలంలో కూడా ఎన్నికల్లో టీడీపీకి ఈ సారి మంచి ఆదరణ లభించింది. మొత్తం 25 గ్రామాల్లో టీడీపీకి 6,437 ఓట్ల ఆధిక్యత లభించింది. మూడు గ్రామాల్లో మాత్రమే వైసీపీకి 332 ఓట్ల ఆధిక్యత లభించింది. ఈ గ్రామాల్లో ఉన్న 53 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు టీడీపీకి బ్రహ్మారథం పట్టారు. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట మండలంలో టీడీపీకి కేవలం 1080 ఓట్ల ఆధిక్యత మాత్రమే వచ్చింది. వైసీపీకి బొప్పూడి గ్రామంలో 45, మానుకొండవారిపాలెంలో 148, రాజాపేటలో 39 ఓట్ల ఆధిక్యత వచ్చింది. మిగిలిన 25 గ్రామాల్లో టీడీపీకి ఆధిక్యత లభించింది. పసుమర్రు గ్రామంలోని ఆరు పోలింగ్ కేంద్రాల్లో టీడీపీకి 2,811 ఓట్లు రాగా వైసీపీకి 1,981 ఓట్లు వచ్చాయి. గ్రామంలో 830 ఓట్ల ఆధిక్యత టీడీపీకి లభించింది. గుదేవారిపాలెం గ్రామంలో టీడీపీకి 79 ఓట్ల ఆధిక్యత లభించింది. మరో పెద్ద గ్రామమైన మురికిపూడిలో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో టీడీపీకి 1941, వైసీపీకి 1,818 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 123 ఓట్ల ఆధిక్యత లభించింది. మరో పెద్ద గ్రామమైన బొప్పూడిలో 2019 ఎన్నికల్లో వైసీపీకి 758 ఓట్ల ఆధిక్యత లభించింది. ఐతే ఈ సారి టీడీపీ పుంజు కోవటంతో వైసీపీకే 145 ఓట్ల ఆధిక్యత మాత్రమే లభించింది. గ్రామంలో టీడీపీకి 1614 ఓట్లు రాగా వైసీపీకి 1759 ఓట్లు వచ్చాయి. కావూరులో టీడీపీకి 937 ఓట్ల ఆధిక్యత లభించింది. ఇక్కడ మొత్తం టీడీపీకి 2,122 ఓట్లు, వైసీపీకి 1,185ఓట్లు వచ్చాయి. లింగంగుంట్లలో టీడీపీకి 123ఓట్ల ఆధిక్యత వచ్చింది. టీడీపీకి కమ్మవారిపాలెంలో 517, ఎడవల్లిలో 141, మద్దిరాలలో 324, పోతవరంలో 51, గోపాళంవారిపాలెంలో 245, కట్టుబడివారిపాలెంలో 211, గొట్టిపాడులో 177, మిట్టపాలెంలో 97, ఈపూరివారిపాలెంలో 793, కొత్తరాజపేటలో 57, గోవిందపురంలో 183, గంగన్నపాలెంలో 190, కోమటినేనివారిపాలెంలో 234, గోవిందపురంలో 183, తాతపూడిలో 113, రామచంద్రాపురంలో 64, కుక్కపల్లివారిపాలెంలో 369 ఓట్ల ఆధిక్యత లభించింది. వేలూరు గ్రామంలోని మూడు పోలింగ్ కేంద్రాల్లో టీడీపీకి 1651, వైసీపీకి 1370 ఓట్లు వచ్చాయి. ఈ గ్రామంలో టీడీపీకి 281 ఓట్ల ఆధిక్యత వచ్చింది. దండమూడిలో టీడీపీకి 115 ఓట్ల ఆధిక్యత లభించింది.

ప్రత్తిపాటి ఇంట కోలాహలం

చిలకలూరిపేట చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ప్రత్తిపాటి పుల్లారావును అభినందించటానికి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పట్టణంలోని ఆయన నివాస గృహం వద్దకు తరలిరావటంతో కోలాహలం నెలకొంది. పలువురు నాయకులు బొకేలు, పెద్దసంఖ్యలో పూలమాలలతో ప్రత్తిపాటిని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కాగా మంగళవారం రాత్రి నరసరావుపేటలోని కౌంటింగ్ కేంద్రంలో విజేతగా డిక్లరేషన్ ఫారాన్ని చిలకలూరిపేట రిటర్నింగ్ అధికారి నారదముని వద్ద నుంచి అందుకున్నారు.

అరవిందబాబుకు పట్టణ ఓటర్ల పట్టం

● పోస్టల్ బ్యాలెట్లలోనూ ఆధిక్యత
● పట్టణంలో 19,117 ఓట్ల మెజార్టీ
● నియోజకవర్గ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ
● వైసీపీని ఉతికి ఆరేశారు
● డాక్టర్ గోపిరెడ్డికి ఓటర్ల గుణపాఠం



నరసరావుపేట పట్టణంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు (ఫైల్ ఫొటో)

నరసరావుపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట శాసన సభ్యుడిగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు విజయ దుందుభి మోగించారు. తొలిసారి ఆయన అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. మెజార్టీలో ఆయన రికార్డు సృష్టించారు. 19,705 ఓట్ల మెజార్టీని ఆయన కైవసం చేసుకున్నారు. నియోజకవర్గ చరిత్రలో పట్టణంలో 19,578 ఓట్లు సాధించి రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు ఇదే అత్యధిక మెజార్టీ. ఉద్యోగులు సైతం అరవిందబాబుకు మద్దతు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్లలోను ఆయనకు ఆధిక్యత లభించింది. పట్టణ ఓటర్లు అరవిందబాబుకే పట్టం కట్టారు. నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లో గోపిరెడ్డికి మెజార్టీ సాధించారు. మహిళలు కూడా కూటమికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. మొత్తం చెల్లిన 1,91,117 ఓట్లలో అరవిందబాబుకు 1,03,167 ఓట్లు, డాక్టర్ గోపిరెడ్డికి 83,462 ఓట్లు లభించాయి. అరవిందబాబుకు 53.98శాతం, గోపిరెడ్డికి 43.67 శాతం ఓట్లు వచ్చాయి. 10.31శాతం ఓట్లు అరవిందబాబుకు అధికంగా లభించాయి.

ఇక్కుర్రులోని 208 పోలింగ్ బూత్‌కు సంబంధించిన ఈవీఎం కౌంటింగ్ కేంద్రంలో పనిచేయలేదు. దీంతో ఈ బూత్ ఓట్లను లెక్కించలేదు. 245 బూత్‌లకు ఉండగా 244 బూత్‌ల ఓట్లు లెక్కించారు. పట్టణం.. గ్రామాల వారీగా మెజార్టీ ఇలా ఉంది.

గ్రామం/వార్డు	టీడీపీ	వైసీపీ	మెజార్టీ
ఎడ్వర్డుపేట	394	403	9 (వైసీపీ)
చాకలికుంట	184	316	132 (వైసీపీ)
కొత్తపల్లి	975	1046	71 (వైసీపీ)
రెడ్డిపాలెం	645	2010	1794 (వైసీపీ)
మద్దిచెట్టుపాలెం	464	569	105 (వైసీపీ)
విప్పర్ల	1345	858	487 (టీడీపీ)
మాచవరం	923	1401	478 (వైసీపీ)
నలగార్లపాడు	447	965	518 (వైసీపీ)
పరగటిచర్ల	850	499	351 (టీడీపీ)
సంతగుడిపాడు	1635	2351	716 (వైసీపీ)
కర్లకుంట	912	476	436 (టీడీపీ)
దాసరిపాలెం	109	174	65 (వైసీపీ)
ఆరేపల్లి	721	760	39 (వైసీపీ)
బుచ్చిపాపన్నపాలెం	67	1717	1650 (వైసీపీ)
రామిరెడ్డిపాలెం	342	572	230 (వైసీపీ)
రొంపిచర్ల	1908	3444	1536 (వైసీపీ)
కొనకంచివారిపాలెం	708	451	257 (టీడీపీ)
గోగులపాడు	1855	1049	806 (టీడీపీ)
అలవాల	1024	847	177 (టీడీపీ)
సుబ్బయ్యపాలెం	709	232	477 (టీడీపీ)
తురుమెళ్ళ	409	261	148 (టీడీపీ)
అన్నవరప్పాడు	263	304	41 (వైసీపీ)
వీరవట్నం	788	739	49 (టీడీపీ)
ముత్తనపల్లి	704	277	427 (టీడీపీ)
మునమాక	578	717	139 (వైసీపీ)
విప్పర్లపల్లి	831	645	186 (టీడీపీ)
వడ్లమూడివారిపాలెం	826	896	70 (వైసీపీ)
తుంగపాడు	398	230	168 (టీడీపీ)
అన్నవరం	1070	735	335 (టీడీపీ)
నరసరావుపేట మండలంలో...			
పమిడిపాడు	2532	1268	1264 (టీడీపీ)
రావిపాడు	3450	1605	1845 (టీడీపీ)

గ్రామం/వార్డు	టీడీపీ	వైసీపీ	మెజార్టీ
ములకలూరు	1675	1193	482 (టీడీపీ)
కేఎం అగ్రహారం	730	490	240 (టీడీపీ)
రెడ్డిపాలెం	922	879	43 (టీడీపీ)
ఇస్సపాలెం	1422	681	741 (టీడీపీ)
దొండపాడు	624	1258	634 (వైసీపీ)
రంగారెడ్డిపాలెం	54	705	651 (వైసీపీ)
జొన్నలగడ్డ	1681	1611	70 (టీడీపీ)
కేసానుపల్లి	997	640	357 (టీడీపీ)
ఎస్ఆర్‌కేటీ కాలనీ	785	415	370 (టీడీపీ)
బసికాపురం	నిల్	606	606 (వైసీపీ)
కొత్తపాలెం	328	3	325 (టీడీపీ)
లింగంగుంట్ల	1854	3215	1361 (వైసీపీ)
ఇక్కుర్రు	1184	891	293 (టీడీపీ)
అల్లూరివారిపాలెం	1063	860	203 (టీడీపీ)
పాలపాడు	1281	1055	226 (టీడీపీ)
కాకాని	626	649	23 (వైసీపీ)
అర్వపల్లి	550	365	185 (టీడీపీ)
ఉప్పలపాడు	491	2263	1772 (వైసీపీ)
పెట్లూరివారిపాలెం	1246	1471	225(వైసీపీ)
యక్కలవారిపాలెం	542	474	68 (టీడీపీ)
కొండకావూరు	743	911	44 (వైసీపీ)
పమిడిమర్రు	516	955	439 (వైసీపీ)
యలమంద	1727	787	940 (టీడీపీ)
శ్రీనివాస కాలనీ	381	414	33 (వైసీపీ)
చినతురకపాలెం	1115	1356	241(వైసీపీ)
గురవాయపాలెం	1591	1582	9 (టీడీపీ)
గోనెపూడి	1032	1215	183 (వైసీపీ)
పెదతురకపాలెం	369	369	నిల్
నరసరావుపేట			
మునిసిపాలిటీ	46, 266	27,149	19,578 (టీడీపీ)
పోస్టల్ బ్యాలెట్లు	1897	1191	706 (టీడీపీ)
మొత్తం	**1,03,167**	**83,462**	**19,705**

అసెంబ్లీ కంటే లోక్‌సభకు తగ్గిన మెజార్టీ

● లోక్ సభ మెజార్టీ 1,59,729
● అసెంబ్లీ సెగ్మెంట్‌ల మెజార్టీ 1,98,393

నరసరావుపేట, జూన్ 5: నరసరావుపేట లోక్‌సభ స్థానానికి భారీగా క్రాస్ ఓటింగ్ జరిగింది. దాదాపు 38,664మంది ఓటర్లు అసెంబ్లీ అభ్యర్థులకు ఓటువేసి పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేయకపోవడం గమనార్హం. లోక్‌సభ విజేత లావు శ్రీకృష్ణ దేవరాయలకు 1,59,729 ఓట్ల మెజార్టీ లభించింది. కాగా ఏడు అసెంబ్లీ స్థానాలను టీడీపీ అభ్యర్థులు కైవసం చేసుకోగా వీరందరికి 1,98,393ఓట్ల మెజార్టీ లభించింది. సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థికి అసెంబ్లీ అభ్యర్థికన్నా 6,464 ఓట్లు తక్కువుగా వచ్చాయి. వినుకొండలో కూడా జీవీ ఆంజనేయులు కంటే లావుకు 12,100ఓట్లు తగ్గాయి. నరసరావుపేట నియోజకవర్గంలో అరవిందబాబు కంటే లావుకు 9,110 ఓట్లు తక్కువ లభించాయి. ఒక్క పెదకూరపాడులో భాష్యం ప్రవీణ్ కంటే 1,952 ఓట్లు కృష్ణదేవరాయలుకు వచ్చాయి. మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో కూడా లావుకు అసెంబ్లీ విజేతల కంటే తక్కువగానే ఓట్లు లభించాయి. పోస్టల్ బ్యాలెట్‌లు అసెంబ్లీ అభ్యర్థుల కంటే లావుకు 388 ఓట్లు అధికంగా వచ్చాయి.

అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారీగా లోక్‌సభ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

నియోజకవర్గం	టీడీపీ అభ్యర్థికి వచ్చిన ఓట్లు	వైసీపీ అభ్యర్థికి వచ్చిన ఓట్లు	మెజార్టీ	అసెంబ్లీ అభ్యర్థి మెజార్టీ
పెదకూరపాడు	1,12,811	89,770	23,041	21,089
చిలకలూరిపేట	1,07,129	79,321	27,808	33,262
నరసరావుపేట	96,418	85,823	10,595	19,705
సత్తెనపల్లి	1,13,030	91,658	21,372	27,836
వినుకొండ	1,23,856	1,05,689	18,167	30,267
గురజాల	1,24,993	99,048	25,945	29,486
మాచర్ల	1,19,860	90,877	28,983	33,318
పోస్టల్ బ్యాలెట్‌లు	9,899	6,081	3,818	3,430
మొత్తం	8,07,996	6,48,267	1,59,729	1,98,729

బాధ్యత మరింత పెంచిన చారిత్రక విజయం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ● లోకేశ్‌ను కలిసి అభినందన

చిలకలూరిపేట అర్బన్, జూన్ 5: వైసీపీని చెల్లాచెదురుచేసిన చారిత్ర విజయం కూటమి బాధ్యతను మరింత పెంచిందని మాజీమంత్రి, చిలకలూరిపేట విజేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి కూటమి విజేత నారా లోకేశ్‌ను ఉండవల్లి నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఒక్కసారి అధికారం ఇచ్చాక ఏం చేసినా సహిస్తారు, భరిస్తారు అనే తరహాలో వ్యవహరించటంతోనే వైసీపీని ప్రజలు కిలో మీటర్ల లోతున భూమిలో పాతి పెట్టారని చురకలు వేశారు. ఈ నేపథ్యంలోనే నవ్యాంధ్ర నిర్మాణం కోసం సునామి లాంటి తీర్పునిచ్చిన ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ మొదటిరోజు నుంచే వారికి సేవకులమే అనే బాధ్యతతో ఉంటామని ప్రత్తిపాటి తెలిపారు. ఈ రోజు నుంచే అందరం బాధ్యతగా కష్టపడదామని లోకేశ్ అన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి 91వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించిన లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపి శేష వస్త్రంతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నుంచి 33,262 ఆధిక్యతతో గెలుపొందిన ప్రత్తిపాటిని లోకేశ్ అభినందించారు. అహంకారానికి మూల్యంగానే వైసీపీని ప్రజలు 151నుంచి 11కు పడవేశారని, అది అందరూ గుర్తుంచుకొని ముందుకు వెళ్దామని లోకేశ్ చెప్పారు. చరిత్ర ఎరుగని విజయంతో ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని రాష్ట్ర పునఃర్నిర్మాణ బాధ్యతను పూర్తి చేద్దామన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చాల్సిన బాధ్యత కూడా తమపై ఉందని, ఆ దిశగా అందరం కలసికట్టుగా కృషి చేద్దామని లోకేశ్ పిలుపు నిచ్చారు.

చదలవాడకు మన్నవ మోహనకృష్ణ అభినందనలు



నరసరావుపేట ఎమ్మెల్యేకు డాక్టర్ అరవిందబాబుకు అభినందనలు తెలుపుతున్న మన్నవ మోహనకృష్ణ

నరసరావుపేట రూరల్, మే 5: సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా గెలుపొందిన డాక్టర్ చదలవాడ అరవింద బాబును టీడీపీ నరసరావుపేట పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ బుధవారం అభినందనలు తెలిపారు. బుధవారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. గడిచిన 20ఏళ్ళుగా నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్నారని మన్నవ మోహనకృష్ణను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు అభినందనలు తెలిపేందుకు టీడీపీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు. దీంతో టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది.

అల్లర్లకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం

● ఎస్పీ మాలికాగార్గ్

వినుకొండ టౌన్, జూన్ 5: ఎన్నికల కౌంటింగ్ అనంతరం పల్నాడు జిల్లాలో శాంతి భద్రతలు పర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ మాలికాగర్గ్ బుధవారం వినుకొండలో పర్యటించారు. వినుకొండ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదుచేసి, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. పల్నాడు జిల్లాలో కౌంటింగ్ అనంతరం చిన్న చిన్న సంఘటనలు తప్ప ఎటువంటి ఘర్షణలు జరగలేదని తెలిపారు. ఇప్పటికే అల్లరి మూకలపై దృష్టి పెట్టామని, త్వరలో కేసుల్లో ఉన్నవారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. 144 సెక్షన్ అమల్లో ఉందని, మరోసారి అల్లర్లు జరిగితే 144 సెక్షన్ పొడిగిస్తామని తెలిపారు. విధ్వంసాలు మంచిది కాదని, పల్నాడు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రజలను కోరారు.

రొంపిచర్ల స్టేషన్ సందర్శన

రొంపిచర్ల, జూన్ 5: మండలంలో ఎన్నికల అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయరాదని ఎస్పీ మాలికాగార్గ్ బుధవారం తెలిపారు. మండల కేంద్రమైన రొంపిచర్ల పోలీసు స్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయని, ఫలితాలు కూడా వెలువడ్డాయన్నారు. పల్నాడు జిల్లాకు ఉన్న పేరును నిలబెట్టాలన్నారు. దాడులు, ఘర్షణలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట పలువురు పోలీసు అధికారులు ఉన్నారు.



వినుకొండలో చికిత్స పొందుతున్న అనిల్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్తల దాడి

వినుకొండ టౌన్, జూన్ 5: మండలంలోని కొప్పుకొండ గ్రామానికి చెందిన నగిరి అనిల్ అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు బుధవారం దాడిచేసి గాయపరిచారు. గాయాలతో బాధపడుతున్న అనిల్ వినుకొండ ఓ ప్రైవేట్ వైద్యశాల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అనీల్‌ను పరామర్శించారు. జరిగిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.

ఘనంగా కనకదుర్గ అమ్మవారి 15వ వార్షికోత్సవం

వినుకొండ టౌన్, జూన్ 5: పట్టణంలోని విష్ణుకుండీ నగర్‌లోని కనకదుర్గ అమ్మవారి 15 వార్షికోత్సవ వేడుకలు బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దేవస్థానం ఆవరణలో అమ్మవారికి పొంగళ్లు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారి విగ్రహ దాత న్యాయవాది గరికపాటి సురేష్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించాలి

రొంపిచర్ల, జూన్ 5: దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రేవతిబాయి బుధవారం తెలిపారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండ కుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిపాలెం మోడల్ పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

రొంపిచర్ల, జూన్ 5: మండలంలోని రెడ్డిపాలెం మోడల్ పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రవినాయక్ మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతిఒక్కరు బాధ్యతగా కాపాడాలని, పర్యావరణ పరిరక్షణలో అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటాలన్నారు.

శంకరభారతిపురం పాఠశాలలో...

నరసరావుపేట కల్చరల్, జూన్ 5: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక శంకరభారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా డీఈవో ఆదేశాల మేరకు శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పార్వతి, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎ.ఎ.మధుకుమార్, సాహితి పరిషత్ కార్యదర్శి స్వర్ణ రామిరెడ్డి, భారత స్కౌట్సు అండ్ గైడ్స్ అధికారి పి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.